మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

శనివారం 1 మార్చి 2025 పేజీలు 8

## విద్యార్థిని, విద్యార్థులలో
# శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలి

**- గాజులపేట జడ్.పి.ఉన్నత పాఠశాల తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**
**- జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ పరిశీలన**



**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్:** విద్యార్థిని ,విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలని, నిత్య జీవితం లో సైన్స్ పట్ల అవగాహన కలిగించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. శుక్రవారం మహబూబ్‌నగర్ రూరల్ మండలం లోని గాజులపేట జడ్.పి .ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ విజయేందిర తనిఖీ చేశారు. జాతీయ సైన్స్ దినోత్సవ. కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో నిర్వహించిన ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ ను సందర్శించి, విద్యార్థులో ముఖాముఖిగా మాట్లాదారు విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ఎగ్జిబిట్ లను ఆసక్తికరంగా చూస్తూ వారికి తగిన సలహాలు, సూచనలు చేశారు నిత్య జీవితంలో సైక్స్ ప్రాధాన్యతను ఉపయోగించుకుంటూ, మూడనమ్మ కాలను పారద్రోలుతూ, విజ్ఞానం పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలని, అవగాహన స్థాయిని పెంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో కిచెన్,స్టోర్ రూంలో మధ్యాహ్న భోజన పదార్థాలను పరిశీలించారు. పి.ఎం.శ్రీలో భాగంగా, నిర్మాణం జరుతున్న తరగతి గదుల నిర్మాణాన్ని పరిశీలించారు. నిధులను సరైన సమయంలో, సక్రమంగా వినియోగంచుకోవాలని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ కు సూచనలు చేశారు. తర్వాత గ్రామ పంచాయతీ వద్ద ప్రజలతో మాట్లాడారు.కరెంట్ సమస్య గురించి కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. అనంతరం గ్రామం లో ఆరోగ్య ఉప కేంద్రం ను తనిఖీ చేశారు.ఆరోగ్య ఉప కేంద్రం లో సిబ్బంది,గర్భిణీ స్త్రీలకు అందుతున్న సేవలు గురించి తెలుసుకున్నారు .తర్వాత గ్రామం లో మహత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం పనులు నిర్వహిస్తున్న ఉపాది హామీ పనుల గురించి ఆరా తీశారు.ఉపాధి హామీ జాబ్ కార్డ్ కూలీల తో రోజు వేతనం గురించి తెలుసుకున్నారు.తర్వాత అలీపూర్ 33/11 కె.వి సబ్ స్టేషన్ సందర్శించి గాజుల పేట గ్రామం కరెంట్ సమస్య గురించి చర్చించి విద్యుత్ అధికారులకు సమస్య పరిష్కరించాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. యాదయ్య, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ శ్రీవతి నాగ రత్నమ్మ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం సభ ఏర్పాట్ల పై
# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**- ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్న ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి**



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** 2వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వనపర్తికి వస్తున్న సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘరెడ్డి ఏర్పాట్లను నిశితంగా పర్యవేక్షిస్తున్నారు శుక్రవారం ఆయన పాలిటెక్నిక్‌లో ఏర్పాటు చేస్తున్న బహిరంగ సభ దగ్గరుండి పర్యవేక్షించారు జన సమీకరణకు సంబంధించి ఆయా మండలాల నాయకులతో ప్రత్యేకంగా మాట్లాడి ఏర్పాట్లకి సంబంధించిన ఆదేశాలను జారీ చేశారు అధికారులతో సమన్వయం చేస్తూ మొదటిసారి నియోజకవర్గానికి ముఖ్యమంత్రి వస్తున్న సందర్భంగా నిర్వహించే కార్యక్రమాలన్నింటిని పూర్తిస్థాయిలో పర్యవేక్షించాలని సభను పెద్ద ఎత్తున జయప్రదం చేయాలన్నారు ముఖ్యమంత్రి రాక సందర్భంగా నిర్వహించబోయే కార్యక్రమాల సందర్భంగా వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజ కార్యక్రమం, ముఖ్యమంత్రి అద్దెకుండి విద్యాభ్యాసన చేసిన పార్వతమ్మ ఇంటి పరిశీలన, క్యాంపు కార్యాలయంలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు, జూనియర్ కళాశాల ఆవరణలో చేపట్టే శంకుస్థాపన కార్యక్రమాల ఏర్పాట్లను, ఎమ్మెల్యే ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు మిగతా 2లో

# పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, శాంతికుమారి**



**గద్వాల మేజర్ న్యూస్:** కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సూచించారు. ఈ నెల 5వ తేదీ నుండి ప్రారంభం కానున్న ఇంటర్ వార్షిక పరీక్షల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలతో సీ.ఎస్ శుక్రవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ, ఎలాంటి పొరపాట్లకు, కాపీయింగ్ కు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో సాఫీగా పరీక్షలను నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షా కేంద్రాలలోకి ఎట్టి పరిస్థితుల్లోనూ సెల్ ఫోన్లను అనుమతించకూడదని, చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, ఇన్విజిలేటర్ లతో పాటు కేంద్రాలను తనిఖీ చేసేందుకు వెళ్లే అధికారులు సైతం సెల్ ఫోన్ లు తీసుకెళ్లకూడదని ఆదేశించారు. ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా తనిఖీలు చేసిన తరువాతనే లోనికి అనుమతించాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ, గట్టి పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ బి.యం. సంతోష్ పరీక్షల నిర్వహణపై వివిధ శాఖల అధికారులకు కీలక సూచనలు చేశారు. పరీక్షా కేంద్రాలకు ప్రశ్నాపత్రాలు తీసుకురావడం మొదలుకుని, పరీక్షలు ముగిసిన మీదట ఆన్సర్ షీట్లను నిర్ణీత పాయింట్ కు తరలించేంతవరకు ఎంతో జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రతి కేంద్రంలోనూ పరీక్షల నిర్వహణ తీరును చీఫ్ సూపరింటెండెంట్ లు నిశితంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద తాగునీటి వసతి, సరిపడా ఫర్నీచర్, టాయిలెట్స్ వంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్షా సమయాలకు అనుగుణంగా రవాణా సదుపాయం అందుబాటులో ఉండేలా బస్సులు నడిపించాలని, పరీక్షలు జరిగే సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్ లను మూసి వేయించాలని, 144 సెక్షన్ అమలు చేయాలని, తగిన సంఖ్యలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థుల సౌకర్యార్థం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, వార్షిక పరీక్షలకు సంబంధించి ఏవైనా సమస్యలు, సందేహాలు ఉంటే 9441016098 కు కాల్ చేయాలని సూచించారు. జిల్లాలో పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు మొత్తం 14 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 8 ప్రభుత్వ కళాశాలలు, 6 ప్రైవేట్ కళాశాలలు గలవని అన్నారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 4057, ద్వితీయ సంవత్సరంలో 4284 మొత్తం 8341 విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని తెలిపారు. పరీక్షల నిర్వహణకు 14 మంది చీఫ్ సూపర్ ఇంటెండెంట్లు, 14 మంది డిపార్ట్మెంటల్ అధికారులు, 03 పేపర్ కస్టోడియన్ లు, 1 ఫ్లయింగ్ స్క్వాడ్, 02 సెట్టింగ్ స్క్వాడ్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మార్చ్ 5వ తేదీ నుండి 25వ తేదీ వరకు జరిగే పరీక్షలను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాస రావు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి హృదయ రాజు, జిల్లా వైద్యాధికారి సిద్ధప్ప, మున్సిపల్ కమిషనర్లు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ది నీచ రాజకీయం

**- ఎస్ఎల్‌బిసి ప్రమాదాన్ని రాజకీయం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు**
**- శ్రీశైలం ఎడమ కాల్వ టన్నెల్ లో ప్రమాదంపై బీఆర్ఎస్ ఓవరాక్షన్ చేస్తోంది**
**- పరోక్షంగా ఈ యొక్క ప్రమాదానికి గత ప్రభుత్వమే కారణం**
**- డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ**



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** బిఆర్ఎస్ పార్టీ నిజ రాజకీయం చేస్తుందని ఎస్ఎల్బీసీ ప్రమాదాన్ని రాజకీయం చేస్తున్నారని శ్రీశైలం ఎడమ కాలువ టన్నెల్ ప్రమాదంపై బి.ఆర్.ఎస్ పార్టీ ఓవరాక్షన్ చేస్తుందని పరోక్షంగా ఈ ప్రమాదానికి గత ప్రభుత్వమే కారణమని డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు ఘటనా స్థలానికి చేరుకున్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సహాక చర్యలను అడిగి తెలుసుకున్నారు అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీశైలం ఎడమ కాల్వ టన్నెల్ లో ప్రమాదంపై బీఆర్ఎస్ ఓవరాక్షన్ చేస్తోందని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. శ్రీశైలం పవర్ ప్లాంట్ ప్రమాదంలోఆరుగురు చనిపోతే పరామర్శించలేదని గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే ఎస్.ఎల్.బి.సి ప్రమాదం జరిగిందని ఎంఎల్ఏ ఆరోపించారు. కొండగట్టు బస్సు ప్రమాదంలో 62 మంది చనిపోయారని, కనీసం కేసీఆర్ అక్కడకు వెళ్లలేదన్న విషయాన్ని ఎమ్మెల్యే వంశీకృష్ణ గుర్తు చేశారు. ఇప్పుడు కావాలనే ప్రభుత్వంపై బురదజల్లేందుకు బీఆర్ఎస్ నేతలు ప్రయత్నిస్తున్నారని అన్నారు. టన్నెల్‌లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, ఎనిమిది మందిని రక్షించేందుకు తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు.ఇప్పటికైనా బిఆర్ఎస్ పార్టీ నేతలు జరిగిన ప్రమాద సంఘటనపై రాజకీయం మానుకొని సలహాలు సూచనలు ఇవ్వాలని,ప్రమాదం పై అనవసర ఆరోపణలు చేస్తే ప్రజలు తగిన బుద్ధి చెపుతారని అన్నారు.





## అధికారులు అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి హోదాలో మొట్టమొదటిసారిగా నియోజకవర్గానికి గ ఎనుముల రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేసేందుకు ప్రతి కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు ఆయన పిలుపునిచ్చారు కాంగ్రెస్ పార్టీ పట్ట నాయకులు ఆయా మండలాల నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు ఉన్నారు

## బీఆర్ఎస్‌కు ఉద్యమకారులే ఊపిరి - ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



**బిజినపల్లి మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర సాధనలో, బీఆర్ఎస్ మనుగడలో ఉద్యమకారులే ఊపిరని తెలంగాణ జాగృతి వ్యవస్థాపక రాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. మండల కేంద్రంలోని ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమకారుడు, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ గంగనమోని కిరణ్ స్వగృహంలో శుక్రవారం సాయంత్రం ఉద్యమకారులతో, పార్టీ నాయకులతో ఆమె సమావేశమై మాట్లాడారు. రాష 0లో బీఆర్ఎస్ అధికారంలో లేకున్నా పార్టీ కోసం పనిచేస్తున్న కార్యకర్తలను కాపాడుకోవల్సిన బాధ్యత మాపై ఉందని అన్నారు. ఎవ్వరు కూడా అధైర్యపడకుండా ప్రజల పక్షాన ఉద్యమ స్ఫూర్తితో ఎక్కడిక్కడ పోరాటం చేసి న్యాయం చేయాలని కోరారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిగా తిరోగమనం పాలైందని అవేదన వ్యక్తం చేశారు. ప్రజలు నిరాశ చెందకుండా రాబోయ్యే రోజుల్లో బీఆర్ఎస్ మళ్ళి అధికారంలోకి వస్తుందని భరోసా కల్పించారు. సమావేశంలో మాజీ సర్పంచులు మహేశ్ రావు, రమణి రామ నాయక్, జంగం వెంకటయ్య, మాజీ వైస్ ఎంపీపీ చిన్నారెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు తిరుపతి రెడ్డి, నరేందర్ గౌడ్, తిరుపతి నాయక్ మండల బీఆర్ ఎస్ నాయకులు, ఉద్యవ కారులు ఉన్నారు.

## అమ్మ, నాన్న లేక అనాదులుగా మారిన చిన్నారులు



**మల్దకల్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని చర్లగార్లపాడు గ్రామంలో అనారోగ్యంతో తల్లి, ఆర్థిక ఇబ్బందులతో తండ్రి మృతి చెందగా ముగ్గురు చిన్నారులు అనాథలయ్యారు. గ్రామస్థుల కథనం ప్రకారం.. కుమ్మరి వీరేశ్, భారతి కుండలు చేస్తూ జీవిస్తున్నారు. భారతి జనవరి 16న అనారోగ్యంతో మృతి చెందింది. భార్య లేని లోటు, ఆర్థిక ఇబ్బందులతో వీరేశ్ గురువారం ఆత్మహత్య చేసుకున్నాడు. తల్లిదండ్రు మృతి చెందడంతో వారుకున్న ముగ్గురు చిన్నారులు అనాధలయ్యారు ఆ ముగ్గురు చిన్నారులను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు స్థానిక ప్రజా ప్రతినిధులను అఖిలపక్ష నాయకులను వేడుకుంటున్నారు.

## నాణ్యమైన భోజనం అందించాలి



**కృష్ణ మేజర్ న్యూస్ :** విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని మండల విద్యాశాఖాధికారి నిజాముద్దీన్ అన్నారు. శు క్రవారం మండలంలోని హిందూపూర్ లోని కేజీబీవీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించారు. భద్రపరిచిన బియ్యం ఆహార పదార్థాలు నాణ్యతలతో పాటు రికార్డు రిజిస్టర్లను పరిశీలించారు. ప్రతిరోజు మధ్యాహ్న భోజనాన్ని పాఠశాల ఎస్ ఓ పర్యవేక్షణ చేయాలన్నారు. పదవ తరగతి విద్యార్థులు స్లిప్ , గ్రాండ్ టెస్ట్ లు గురించి ఎస్ ఓ ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. జరగబోయే పది పరీక్షల్లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని మండల విద్యాశాఖాధికారి సూచనలు , సలహాలు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఓ శాలిని, సిఆర్పి అమీన్ రెడ్డి, ఉపాధ్యాయు బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## బన దేశ్వర స్వామి దేవాలయంలో వైభవంగా అమావాస్య పూజలు

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** పట్టణానికి సమీపంలోగల కళ బెళ గుండె బనదేశ్వర స్వామి వారి దేవాలయం లో నిర్వాహకులు అమావాస్య పూజలు వైభవంగా నిర్వహించారు ఈసందర్భంగా స్వామి వారికి రుద్రాభిషేకం బిల్వార్చన అష్టోత్తర నియామవాళి శాస్విత రుద్రాభిషేకం మహా అలంకరణ నైవేద్యం మహా మంగళహారతి సర్వదర్శనం అన్నదానకార్యక్రమంనిర్వహించారు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించు కున్నారు

# వసతి గృహ విద్యార్థులకు భోజనం పెట్టలేదనేది అవాస్తవం

**- ఉపవాసం ఉన్న విద్యార్థులు గంగమ్మ ఆలయం వద్ద భోజనం స్వీకరించారు, మిగిలిన విద్యార్థులు హాస్టల్లోనే భోజనం చేశారు**

**- కొండనాగుల ఎస్టీ బాలుర వసతి గృహం ఆకస్మిక తనిఖీ - ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ**





**లింగాల (బల్మూర్) మేజర్ న్యూస్:** వసతి గృహ విద్యార్థులకు భోజనం పెట్టలేదని సోషల్ మీడియా ట్విట్టర్ వేదికగా చెప్పడం అవస్తవమని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం బల్మూరు మండల పరిధిలోని కొండనాగుల ఎస్టీ బాలుర గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడి వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బల్మూర్ మండలంలోని కొండనాగుల బాలుర ఎస్టి వసతి గృహంలో విద్యార్థులు పస్తులు ఉంటున్నారని తప్పుడు సమాచారంతో క్షేత్రస్థాయిలో పరిస్థితిని తెలుసుకోలేని అసమర్థత ప్రతిపక్ష నాయకుడు కేటీఆర్ తన ట్విట్టర్ వేదికగా వాస్తవం తెలుసుకోకుండా ప్రజా ప్రభుత్వాన్ని బదనం చేయాలని కుట్రలో భాగంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. కొండనాగుల బాలుర ఎస్టి వసతిగృహంలో ఉన్నటువంటి కొంతమంది విద్యార్థులు శివరాత్రి పండుగ సందర్భంగా కొంతమంది విద్యార్థులు ఉపవాసం ఉండి స్థానికంగా ఉండే గంగమ్మ గుడి వద్ద ఏర్పాటుచేసిన ఉపవాస విరమణ కార్యక్రమానికి హాజరయ్యారని తెలిపారు.మిగిలిన విద్యార్థులు వసతి గృహం లోనే భోజనం ఏర్పాటు చేయడమైనందన్నారు. వాస్తవం తెలుసుకోకుండా ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేయాలని ఉద్దేశంతో కేటీ రామారావు ట్విట్టర్ వేదికగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు బిఆర్ఎస్ 10 సంవత్సరాల కాలంలో సంక్షేమ వసతి గృహాలు గురుకుల గురుకులాలను పట్టించుకునే నాధుడే లేడని ఆరోపించారు . ఇప్పుడు ఈ యొక్క ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత విద్యార్థులకు మిస్ చార్జీలు గాని కాస్మోటిక్ చార్జీలను పెంచి వారికి అన్ని రకాల సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఇది చూసి ఓర్వలేని ప్రతిపక్ష పార్టీ నాయకులు వాస్తవం తెలుసుకోకుండా తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా బుద్ధిమానుకొని క్షేత్రస్థాయిలో వచ్చి పరిశీలన చేసి మాట్లాడితే బాగుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డి టి డబ్ల్యూ, వార్డెన్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్కాలర్షిప్లు ఇవ్వలేని ముఖ్యమంత్రి ఏ ముఖం పెట్టుకొని వనపర్తికి వస్తున్నారు

**- తెలంగాణ విద్యార్థి పరిషత్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు వంశీ యాదవ్**



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** శుక్రవారం రోజు తెలంగాణ విద్యార్థి పరిషత్ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో టీజీవిపి జిల్లా అధ్యక్షుడు వంశీ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్నటువంటి 5800 కోట్ల స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు పూర్తయిన మధ్యానికి మంత్రిని నియమించిన ఈ ప్రభుత్వం ఇంకా విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం సిగ్గుచేటు అన్నారు ప్రభుత్వ మరియు గురుకుల హాస్టల్ లో విద్యార్థులు పిట్టల రాలిపోతున్న స్పందించని ముఖ్యమంత్రి అని అన్నారు. నగర అధ్యక్షుడు శివ,నగర కార్యదర్శి దేవి ప్రసాద్, శ్రీమన్, బబ్లు, మనీ,శివ తదితరులు పాల్గొన్నారు

## బైబిల్ మిషన్ ప్రార్థన మందిర ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని సంగాల పార్క్ సమీపంలోని రింగ్ రోడ్డు దగ్గర బైబిల్ మిషన్ ప్రార్థన మందిరం గుత్తి శాల పాస్టర్ అద్భుత కుమార్ ఆధ్వర్యంలో నిర్మాణం మైన బైబిల్ మిషన్ గద్వాల శాఖ ప్రార్థన మందిరం పునర్ నిర్మాణ ప్రారంభోత్సవంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే పాస్టర్ అద్భుత కుమార్‌కి శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సన్మానించారు. పాస్టర్ అద్భుత కుమార్ మాట్లాడుతూ గద్వాలలో ఎమ్మెల్యే మాకు ఎంతో ఆత్మీయ మిత్రుడు. గద్వాల లో మొదటగా ఈ ప్రార్థన మందిరం ఏర్పాటు చేసినప్పుడు వారు ఎంతోగానో సహకరించారు. ఎమ్మెల్యే ఎన్నోసార్లు గుత్తికి రావడం జరిగింది. వారి కోసం ప్రార్థన చేయడం జరిగింది. గద్వాలలో కూడా గుత్తి ప్రార్థన మందిరం లాగా ఏర్పాటు చేయాలని కోరారు. గద్వాల లో క్రైస్తవ మతం వారికి దేవుని పట్ల భక్తి భావం శ్రద్ధ కల్పించాలని ముఖ్యంగా యువత చెడు మార్గ వైపు వెళ్లకుండా మంచి నడవడిక భక్తి వైపు నడిచే లక్ష్యంతో ఏర్పాటు చేయాలని కోరారు. గద్వాలలో నెలలో ప్రతి మొదటి శుక్రవారం ఈ ప్రార్థన మందిరం నిర్వహించే వారు ఎమ్మెల్యే ప్రతివారం గుత్తి శాల లో ప్రార్థన నిర్వహించాలి అని కోరారని తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశంలో స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి కావడం జరిగింది. గతంలో గ్రామీణ ప్రాంతాలలో దళితులను అంటరాని వారిగా చూసేవారు. ఇప్పుడిప్పుడే క్రైస్తవులలో కూడా మార్పు రావడం జరిగింది. దేవుని పట్ల భక్తి భావంతో జీవిస్తున్నారు. ప్రతి గ్రామంలో చర్చి లను వెళ్లి ప్రార్థనలు చేయడం జరుగుతుంది. గుత్తి నందు అద్భుత కుమార్ చెప్పే వాక్యాలను ఎంతోమందిలో మార్పు రావడం జరిగింది. ప్రతి గ్రామంలో చర్చిలు ఉండడం వల్ల దూరాలవాట్లకు దూరంగా ఉంటూ, భక్తి భావం మరియు క్రమశిక్షణతో మంచి నడవడిక అలవార్చుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడ, మాజీ జెడ్పిటిసి రాజశేఖర్ , మాజీ కౌన్సిలర్స్ మురళి, నాగిరెడ్డి శ్రీను, నాయకులు గద్వాల తిమ్మప్ప, ఉరుకుంద, కురుమన్న, రామాంజనేయులు, నాగేంద్ర యాదవ్, రంజాత్, ప్రవీణ్, మహేష్, విజయ్ , పూడూరు చిన్నయ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎల్‌బిసి టన్నెల్ ప్రమాదంలో 12 బృందాలు నిరంతరం పనిచేస్తున్నాయి

**- జిల్లా కలెక్టర్ బాదవత్ సంతోష్**



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** ఎస్ఎల్‌బిసి టన్నెల్ కొనసాగుతున్న సహాయక చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్, శుక్రవారం జేపీ బేస్ క్యాంప్ ఆఫీస్ లో సహాయక బృందాల అధికారులతో జిల్లా కలెక్టర్ ఎస్పీ, ఇరిగేషన్ స్పెషల్ సెక్రటరీ ప్రశాంత్ జీవన్ పాటిల్, ఎన్ డి ఆర్ ఎఫ్ అధికారి సుఖేందు, టిఎస్ఎస్పీడీసీఎల్ సిఎండి ముషరఫ్ ఆలీ,ఆర్మీ అధికారులు కల్నల్ పరీక్షిత్ మెహ్రా, కల్నల్ అమిత్ కుమార్ గుప్తా, సింగరేణి మైన్స్ రెస్క్యూ అధికారి బలరాం, హైడ్రా అధికారులు, జేపీ కంపెనీ ప్రతినిధులతో టన్నెల్ కొనసాగుతున్న సహాయక చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టన్నెల్‌లో చిక్కుకున్న వారిని కాపాడేందుకు అధికారులు ముమ్మరంగా ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. వైద్య సిబ్బంది ఆక్సిజన్ అందుబాటులో ఉంచారు. సహాయ చర్యలను మరింత వేగవంతం చేసేందుకుఎస్ ఎల్ బి సి టన్నెల్ ప్రమాదంలో 12 బృందాలు నిరంతరం పనిచేస్తున్నాయని వాటిలో ఆర్మీ, నే, ఎన్డీఆర్ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్, సింగరేణి మైన్స్ రెస్క్యూ, ఫైర్ సర్వీసెస్, నేషనల్ జియో ఫిజికల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్, హైడ్రా, సౌత్ సెంట్రల్ రైల్వే ప్లాస్మా కట్టర్స్, ర్యాట్ మైనర్స్, బృందాలు నిరంతరం సమన్వయంతో సహాయక చర్యలు వేగవంతం చేసినట్లు వివరించారు. ప్రమాద ప్రదేశంలో కొనసాగుతున్న సహాయక చర్యలను వేగవంతం చేసేలా సహాయక బృందాలను నిరంతరం పనిచేసేలా పక్కా ప్రణాళికతో సహాయక చర్యలకు కావలసిన అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకుంటూ ప్రమాద ప్రదేశంలోని నీటిని పంపుల ద్వారా బయటికి తరలిస్తూ, ప్లాస్మా గ్యాస్ కట్టల ద్వారా శిథిలాలను తొలగిస్తూ సహాయక చర్యలు వేగవంతం చేసినట్లు వివరించారు. సహాయక చర్యలు కావలసిన సామాగ్రిని అందుబాటులో ఉంచుకుంటూ వీలైనంత త్వరగా కన్వేయర్ బెల్ట్ ను ఉపయోగంలోకి తీసుకురానున్నట్లు, బురదను తీసి వేసేందుకు కావలసిన ఎస్కావేటర్లను సిద్ధం చేసినట్లు వివరించారు. ప్రత్యేక కెమెరాలు, సెన్సార్ల ద్వారా లోపలి పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించడం వంటి చర్యలు చేపడుతున్నట్లు వివరించారు.

## నూతన 108 అంబులెన్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**అచ్చంపేట మేజర్ న్యూస్:** అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామంలో ప్రభుత్వ ఆసుపత్రిలో నూతన 108 అంబులెన్స్ శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రిలో ఎమ్మెల్యే నిధులతో వేసిన బోరు మోటర్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వంశీకృష్ణ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆసుపత్రి సిబ్బంది అంబులెన్స్ సిబ్బంది, పాల్గొన్నారు.

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్‌ను వెంటనే పూర్తి చేయాలి-జిల్లా కలెక్టర్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** యంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ రెసిడెన్సియల్ స్కూల్ కంప్లెక్స్ పనులు త్వరగా పూర్తిచేసేం దుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికా రులను ఆదేశించారు. శుక్రవారం నారాయణపేట మండలం లింగంపల్లి శివారు సర్వే నెంబర్ 30లో గల 20 ఎకరాలలో నిర్మించతలపెట్టిన పాఠశాలస్థ లాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. 21 జనవరి రోజున రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయడం జరిగిందని వాటికీ సంబందించిన పనులను త్వరగా ప్రారంభించాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. సుమారు రూ.200 కోట్లతో నిర్మిస్తున్న భవన నిర్మాణానికి సంబం దించిన ఏర్పాట్లు త్వరితగిన మొదలు పెట్టాలని అధికా రులకు ఆదేశించారు.కలెక్టర్ వెంబడి డీప్యూటీ ఈ. ఈ.రాము, తహసీల్దార్ ఉన్నారు.

## డిగ్రీ కళాశాలలో అందుబాటులోకి బాత్ రూమ్‌లు



**మక్తల్ మేజర్ న్యూస్** పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో 10 లక్షల ఎమ్మెల్యే నిధులతో బాత్రూమ్స్ నిర్మాణం చేపట్టారు. ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గణేష్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ నారాయణ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గణేష్ కుమార్ మాట్లాడుతూ డిగ్రీ కళాశాల విద్యార్థులు బాత్ రూమ్ లు లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చిన వెంటనే 10 లక్షల నిధులను కేటాయించి, వెంటనే పూర్తి చేయించి అందుబాటులోకి తీసుకువచ్చారు. గత ప్రభుత్వ ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాల లేక విద్యార్థులు చాలా ఇబ్బందులు పడ్డారని, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి డిగ్రీ విద్యార్థులకు శాశ్వత పరిష్కారం చూయించారని అన్నారు. ఈసందర్భంగా కాలేజీ అధ్యాపక బృందం నాయకులకు శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రకాంత్ గౌడ్ కట్ట సురేష్, కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## పదిలో విద్యార్థులు ఉత్తీర్ణత సాధించాలి -ప్రధానోపాధ్యాయురాలు సంతోషి



**కృష్ణ మేజర్ న్యూస్ :** పదిలో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా తల్లిదండ్రులు ఇంటి దగ్గర పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రధానోపాధ్యాయురాలు సంతోషి, ఉపాధ్యాయులు నరేందర్ అన్నారు. విద్యాశాఖ ఆదేశాల మేరకు విద్యార్థుల తలుపు తట్టు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని కున్సి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో పాఠశాల బృందం పదవ తరగతి విద్యార్థుల ఇళ్లను ఉదయం 7 గంటలకు సందర్శించారు. పది పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు తొలిమెట్టు కావున తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రతిరోజు విద్యార్థులు చదివేలా చూడాలన్ని పేర్కొన్నారు. విద్యారు ్థలు ప్రణాళికలు రూపొందించుకుని పదిలోని ప్రతి సబ్జెక్టు పై విద్యార్థులు పట్టు సాధించి ఎస్ఎస్సిలో ఉత్తీర్ణత సాధించాలని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పలు సలహాలు, సూచనలు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేందర్, నాగేష్, నర్సిములు, విద్యార్థులు తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# గుండంలలో గల్లంతైన విద్యార్థి ఆచూకీ లభ్యం

### - 48 గంటల పాటు శ్రమించిన అధికారులు - మృతదేహాన్ని వెలికి తీసిన ఎన్.డి. ఆర్. ఎఫ్ బృందం..
### - సహాయక చర్యలు ఎప్పటికప్పుడు పర్యవేక్షించిన ఎమ్మెల్యే





**వెల్దండ మేజర్‌న్యూస్.** మండల పరిధిలోని గుండాల గ్రామంలో ఉన్న శ్రీ అంబ రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద ఉన్న కోనేరులో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా స్నానానికి వెళ్లిన ఓమేష్ (17) అనే విద్యార్థి గుండంలో పడి గల్లంతయ్యాడు. విద్యార్థిని వెలికి తీసేందుకు రెవెన్యూ, పోలీసు అధికారులు, అగ్నిమాపక సిబ్బంది, విశ్వప్రయత్నం చేసిన ఆచూకీ లభించలేదు. దీంతో ఎన్డీఆర్ఎఫ్ బృందాన్ని రంగంలోకి దింపి గాలింపు చర్యలను ముమ్మరం చేశారు. ఈ నేపథంలో దేవాలయం ఎదురుగా ఉన్న గుండం లో కాకుండా పక్కనే ఉన్న మరో గుండంలో ఓమేష్ మృతదేహం ఉన్నట్లు ఎన్. డి .ఆర్ ఎఫ్ బృందం సభ్యులు శుక్రవారం ఉదయం 8 గంటలకు గుర్తించి మృతదేహాన్ని వెలికి తీశారు. సహాయక చర్యలను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అధికారులకు తగు సూచనలు చేశారు. విద్యార్థి ఆచూకీ లభ్యం కావడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. 48 గంటల పాటు రెవెన్యూ, పోలీసు, అగ్నిమాపక అధికారులు, సిబ్బంది రాత్రి పగలు అవిశ్రాంతంగా గాలింపు చర్యలు చేపట్టారు. విద్యార్థి ఓమేష్ జెపి నగర్ గురుకుల పాఠశాలలో ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్నాడు. అతడిది వనపర్తి జిల్లా గోపాల్ పేట మండలం మన్ననూర్ కు చెందిన వ్యక్తిగా గుర్తించారు. కుమారుడి మృదేహాన్ని చూసి తల్లిదండ్రులు రాములు లక్ష్మి కన్నీరు మున్నిరయ్యారు, కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించి మనోధైర్యం కల్పించారు, విద్యార్థి కుటుంబానికి ఎక్స్రేషియా చెల్లించాలని. కుటుంబ సభ్యులు బంధువులు వివిధ సంఘాల ఆధ్వర్యంలో రెండు గంటల పాటు ధర్నా నిర్వహించారు అనంతరం కలెక్టర్. ఆదేశాల మేరకు కల్వకుర్తి తహసిల్దార్. 60 వేల రూపాయలను తక్షణ సాయం కింద మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. అదేవిధంగా ప్రభుత్వపరంగా. అన్ని విధాల ఆదుకుంటామని అధికారులు హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.

## రాజ్యాధికారమీరు లక్ష్యంగా మహనీయుల జాతర -అధ్యక్షులు బోయపల్లి నరసింహ



**పాలమూరు మేజర్ న్యూస్:** బహుజనుల రాజ్యాధికారం లక్ష్యంగా పూలే అంబేద్కర్ మహనీయుల 5వ జాతర నిర్వహించనున్నట్టు ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు బోయపల్లి నరసింహ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎస్సీ కమిటీ హాల్ లో జరిగిన జాతర కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రంలో స్వేచ్ఛ,సమానత్వం, సోదర భావంతో కూడిన బహుజనుల రాజ్యాధికారమే లక్ష్యంగా ప్రతి ఏడాది ఏప్రిల్ మాసంలో మహనీయుల జయంతులను ఘనంగా జరుపుతున్నామన్నారు. వచ్చే ఏప్రిల్ చివరి వారంలో పూలే అంబేద్కర్ జాతరను పెద్ద ఎత్తున జరపాలని నిర్ణయించామన్నారు. మహనీయుల స్ఫూర్తితో బీసీ, ఎస్సీ, ఎస్టీ,మైనార్టీ,ఓబీసీ వర్గాల ప్రజలు చైతన్యం కావాల్సిన అవసరం ఉందన్నారు. భారతదేశానికి స్వతంత్రం వచ్చి 76 సంవత్సరాలు గడిచినా మనువాదమే రాజ్య మేలుతుందని,మనువాదులు తమకు అనుకూలంగా చట్టాలను మార్చుకుంటూ రాజ్యాంగ నీకి తూట్లు పొడుస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన మనువాదులు మహనీయుల ఆలోచనలకు విరుద్ధంగా బహుజనులను ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా అంచివేస్తున్నారని ఆరోపించారు.ఎంతో శ్రమ పడి వయోజనులకు ఓటు హక్కును సాధించి పెడితే, ఆ ఓటును కూడా కొనుగోలు చేసె వస్తువుగా మనువాదులు మార్చేసి గద్దెనెక్కుతున్నారని విమర్శించారు. మనువాదుల ప్రభుత్వాలను గద్దె దించి బహుజనుల రాజ్యాధికారం దిశగా తీసుకెళ్లడానికే పూలే అంబేద్కర్ జాతర నిర్వహిస్తున్నామని ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఎం ఈ ఎఫ్ జాతీయ అధ్యక్షుడు ఎనుముల వెంకటస్వామి, పూలే అంబేద్కర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సిరిసనోల్ల బాలరాజు, బీసీ జేఏసీ జిల్లా అధ్యక్షులు మైత్రి యాదయ్య,గండి బాలరాజు,శ్రీను వాసులు, రమేష్, మురళి ,కె యాదగిరి నాయక్,సాకలి శ్రీ ను, ఆది విష్ణు, చెన్నకేశవులు, కామారం నరసింహులు పాల్గొన్నారు.

## సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాలలో బెల్ట్ టెస్ట్ నిర్వహణ

### - విద్యార్థలకు బెల్ట్ ప్రదానం చేసిన కొత్తకోట ఎస్సై ఆనంద్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సీనియర్ మాస్టర్లు



**మదనాపురం మేజర్ న్యూస్:** కొత్తకోట మున్సిపాలిటీలో సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలోఘనంగా తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ బెల్ట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా కొత్తకోట టౌన్ ఎస్సై ఆనంద్, ప్రిన్సిపల్మాధవి, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మి,భార్గవి, పి. ఈ. టీ దివ్య 40మంది విద్యార్థులు హాజరయ్యారు. ఎస్సై మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న సమాజంలో స్త్రీలకు ఆత్మ రక్షణ చాలా ముఖ్యమనిఅన్నారు. చదువుతోపాటు క్రీడల్లో కూడా రాలించాలి అలాగే టైక్వాండో కరాటే ఒలంపిక్స్ లో ఒక గేమ్ భవిష్యత్తులో స్పోర్ట్స్ కోటాలో మెరిట్ ప్రకారం విద్యార్థులకు చాలా ఉపయోగపడుతుంది.దేశ రక్షణ కొరకు ఆర్మీ జవాన్లు ఎంత ముఖ్యమో మార్షల్ ఆర్ట్స్ కరాటే విద్యార్థులు అంతే ముఖ్యం. సినియర్ కోచ్ పెంటన్న యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులకు తల్లిదండ్రులు సరైన మార్గం లో పెట్టాలి లేదంటే ప్రస్తుతం ఉన్నా సమాజంలో విద్యార్థులు చెడు అలవాట్లకు బానిస కాకుండాతైక్వాండో, యోగ వంటి వాటిని అలవరుచుకోవాలి అని అన్నారు. విద్యార్థులకు మంచి శిక్షణ ఇస్తున్న మాస్టర్ పరశురాముకు అభినందనలు తెలిపారు. పిల్లలకు క్రమశిక్షణ నేర్పడంలో పాఠశాల ఉపాధ్యాయులు అమోఘమని కొనియాడారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు, సినియర్ కరాటే మాస్టర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు ఎంపికైన క్రీడాకారులు



**మక్తల్ మేజర్ న్యూస్** గత నెల జనవరి లో హైదరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ ఎంపికలో మక్తల్ నియోజకవర్గానికి చెందిన బాల బాలికలు 12 మంది పాల్గొని అసమాన క్రీడా నైపుణ్యతను ప్రదర్శించి జాతీయస్థాయి షూటింగ్ బాల్ సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ క్రీడలకు ఎంపికైన బాల బాలికలు మార్చి 1 నుండి 3 వరకు నల్లగొండ జిల్లా కేంద్రంలో జరుగు జాతీయ స్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు తెలంగాణ రాష్ట్రం జట్టు తరుపున ఆడుటకు శుక్రవారం తరలి వెళ్లినట్లు రాష్ట్ర షూటింగ్ బాల్ ఉపాధ్యక్షుడు విశ్రాంత పి ఈ టి బి.గోపాలం, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సత్యంంజనేయులు రమేష్ కుమార్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు.మక్తల్ నియోజకవర్గం నుండి 12 మంది జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొనడం గొప్ప విశేషమని ఆయన ఆనందాన్ని వ్యక్తపరుస్తూ, వారిని రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం, సత్య ఆంజనేయులు అభినందించారు.

### స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతాం : తెదేపా పార్లమెంట్ నియోజకవర్గ మాజీ ఉపాధ్యక్షులు మధుసూదన్ రెడ్డి



**మక్తల్ మేజర్ న్యూస్** స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతాం అని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ మాజీ ఉపాధ్యక్షులు మధుసూదన్ రెడ్డి అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సత్తా చూపిస్తుందనీ తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలుపునకు ప్రతి కార్యకర్త నాయకులు కష్టపడి పని చేయాలని సూచించారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు రైతుబంధు, రైతు రుణమాఫీ, మహిళలకు 2,500, రైతు పండించిన వరి ధాన్యానికి బోనస్, నిరుద్యోగ భృతి ఇంకా చాలా ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కి కాంగ్రెస్ పార్టీ విఫలమైందని అన్నారు. అందుకే బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ వైపు చూస్తున్నారు. పటేల్ పట్వారి వ్యవస్థ నుండి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆ వ్యవస్థను రద్దు చేసిన మహానుభావుడు కూడు గుడ్డ లేనివారికి ప్రభుత్వ పథకాలు చెందాలని అనే నినాదంతో ప్రజల మనసును దోచుకున్న ఆ మహానుభావుడి స్థాపించిన తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారు. అందుకే స్థానిక సంస్థ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సత్తా ఏమిటో చూపించి కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తా మని అన్నారు.

## రైతులు దళారులకు అమ్మి, మోసపోకుండా మార్కెట్లోనే కొనుగోలు చేయండి



**ఐజ మేజర్‌న్యూస్:** అల్లంపూర్ వ్యవసాయ మార్కెట్‌యార్డ్ నందు కందుల కొనుగోలు కేంద్రానీ పరిశీలించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్, అలంపూర్ మార్కెట్ యార్డ్ లోని రైతులు పండించిన కందులను పరిశీలించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తామని చెప్పిన విధంగా రైతు పండించిన ప్రతి పంటను ప్రభుత్వ పరంగా కొనుగోలు చేయుచున్నారు. కందికి ప్రభుత్వం గిట్టుబాటు ధర ప్రకారం క్వింటాలు 7550 రూపాయల ప్రకారం పండించిన ప్రతి గింజ కొనడానికి ప్రభుత్వ సిద్ధంగా ఉంది, రైతులు దృష్టిలో ఉంచుకొని దళారుల చేతిలో మోసపోకుండా రైతులు మార్కెట్ యార్డ్ కి తెచ్చుకొని గిట్టుబాటు ధర పొందాలని కోరారు.

## పారిశుద్ధ్య పనులపై నిర్లక్ష్యం చేయరాదు

### - కమిషనర్ మహమ్మద్ షేక్




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పారిశుద్ధ్య పనులపై నిర్లక్ష్యం చేయరాదని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్ తెలిపారు. శుక్రవారం పట్టణ పరిధిలో పారిశుద్ధ్య కార్మికుల పనితీరుపై పర్యవేక్షణ చేశారు, ఇంటింటికి తిరిగి సేకరిస్తున్న తడి చెత్త పొడి చెత్త వేరు చేసి తీసుకోవాలని, తీసుకునే విధానం గురించి పారిశుద్ధ్య సిబ్బందికి అవగాహన కల్పించారు, అదేవిధంగా పట్టణంలో డ్రైనేజీ శుభ్రం చేసేటప్పుడు చెత్తను తొలగించి వెంటనే బ్లీచింగ్ పౌడర్ చల్లాలని సిబ్బందికి సూచించారు, వేసవికాలం సమీపిస్తున్న తరుణంలో నీటి ఎద్దడి తలెత్తకుండా ట్యాంకులను శుభ్రం చేసుకోవాలని వాటర్ సరఫరా సిబ్బందికి పలు సూచనలు చేశారు, ఆయన వెంట ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివ, పుర సిబ్బంది ఉన్నారు.

## కనకదుర్గ దేవాలయంలో ఘనంగా రథోత్సవం



**చారకొండ, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని కనకదుర్గ దేవాలయంలో కొనసాగుతున్న ఉత్సవాలు శుక్రవారం ముగిశాయని ఆలయ చైర్మన్ నా రోజు పార్థసార చారి తెలిపారు. ఉదయం తెల్లవారుజామున వివిధ రకాల పూలతో రథాన్ని అలంకరించి శివపార్వతుల విగ్రహాలను పెట్టి బ్యాండు మేళాల నడుమ పూర్వ వీదుల గుండా భక్తులు ఓం నమశివాయ అనుకుంటు రథాన్ని లాగారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన కేశమోని పరమేశ్వరమ్మ జ్ఞాపకార్థం ఆమె కుటుంబ సభ్యులు కేశమోని అంజయ్య, అలివేలు దంపతు బక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు నారోజు రవిచారి, మట్ట వెంకటయ్యగౌడ్, ఆంజనేయులుగౌడ్, ఏమి రెడ్డి జనార్ధన్ రెడ్డి, రామస్వామి, యాదయ్యగౌడ్, బాలచ్చి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన న్యాయమూర్తి



**ధరూర్ మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని పెద్ద చింతరేవుల గ్రామంలో ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయాన్ని అమావాస్య సందర్భంగా గద్వాల ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి టి. లక్ష్మి సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన న్యాయమూర్తికి ఆలయ చైర్మన్ గిరిరావు, అర్చకులు కిష్టాచారి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు అందజేశారు. అనంతరం శేష వస్త్రాన్ని బహుకరించి, దేవాలయ విశేషాలను వివరిస్తూ తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## సిర్సనగండ్ల దేవాలయంలో వేలంపాట వాయిద

### - ఆలయ చైర్మన్ డేరం రామశర్మ

**చారకొండ: మేజర్ న్యూస్ :** మండలంలోని సిర్సనగండ్ల సీతారామచంద్రస్వామి దేవాలయంలో ఏప్రిల్ లో జరిగే శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల సందర్భంగా శనివారం వివిధ బహిరంగా వేలములకు నిర్వహించే వేలంపాట అనివార్య కారణాల వల్ల వాయిద పడినట్లు ఆలయ చైర్మన్ డేరం రామశర్మ, ఈవో స్వర్గం ఆంజనేయులు శక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరిగి వేలం పాట తేదీని త్వరలోనే ప్రకటిస్తామని వారు పేర్కొన్నారు.

## మహబూబ్‌నగర్ విద్యా నిధికి విరాళాలు అందించిన పోలీసు యంత్రాంగం

### - విద్యా నిధికి 3 లక్షల రూపాయల విరాళం అందించిన జిల్లా పోలీసు యంత్రాంగం

### - రానున్న నాలుగు సంవత్సరాలలో 10 కోట్ల రూపాయలు లక్ష్యం



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** విద్యా నిధికి మహబూబ్ నగర్ జిల్లా పోలీసులు బాసటగా నిలిచారు. శుక్రవారం జిల్లా ఎస్పీ డి జానకి, సీనియర్ పోలీసు అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయం లో కలెక్టర్ ఛాంబర్‌లో మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయికి 3 లక్షల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస%జ%రెడ్డి మాట్లాడుతూ సంకల్పం మంచిదైతే ఒక చిన్న ఆలోచన కూడా మంచి ఫలితాలు ఇస్తుందన్నారు. ఈ సంవత్సరం జనవరిలో మహబూబ్ నగర్ విద్యా నిధి ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, మంచి ప్రయత్నం చేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పుడు ప్రశంసలు వస్తున్నాయన్నారు. అంతే కాదు, ప్రజలు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వ్యాపారవేత్తలు తమ వంతుగా విద్యా నిధి కి అండగా నిలుస్తూ, విరాళాలు అందజేస్తున్నారని, వారందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని ఆయన చెప్పారు. రానున్న 4 సంవత్సరాల్లో 10 కోట్ల రూపాయలు విద్యా నిధి కోసం నిధులను సేకరించాలని లక్ష్యం పెట్టుకున్నట్లు ఆయన చెప్పారు. ఈ విద్యా నిధికి వచ్చే ప్రతి పైసా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల కోసం ఖర్చు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆల్ రౌండ్ డెవలప్మెంట్ చేస్తామని ఆయన స్పష్టం చేశారు. మహబూబ్ నగర్ పట్టణం లో ఉన్న వ్యాపారవేత్తలు, వర్తకులు, విద్యావంతులు విద్యా నిధి ని బలోపేతం చేయడానికి మీరంతా కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీమతి డి జానకి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, డిఎస్పీ వెంకటేశ్వర్లు, సిఐలు గాంధీ నాయక్, ఇజాజుద్దీన్ , అప్పయ్య తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకే విజ్ఞాన ప్రదర్శనలు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకే విజ్ఞాన ప్రదర్శనలు దోహద పడతాయని బ్రిలియంట్ పాఠశాల డైరెక్టర్ తలసాని లక్ష్మారెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని బ్రిలియంట్ పాఠశాలలో జరిగిన విజ్ఞాన ప్రదర్శనకు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారుచేసిన దాదాపు 70 వివిధ నమూనాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ధనరాజ్ నాయక్, వైస్ ప్రిన్సిపాల్ తస్కినిషా, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు. అదేవిధంగా పట్టణానికి చెందిన మిలీనియం పాఠశాలలో సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం పాఠశాలలో సైన్స్ ఫెయిర్ ను కల్వకుర్తి మండలం విద్యాధికారి శంకర్ నాయక్ ప్రారంభించి విద్యార్థులు తయారు చేసిన సైన్స్ పరికరాలను పరిశీలించారు, బాల్యం నుండి సైన్స్ పట్ల ఆసక్తిని పెంచుకుని భవిష్యత్తులో రైతులకు, సమాజానికి ఉపయోగపడే పరిశోధనలు చేయాలని విద్యార్థులకు సూచించారు. సైన్స్ ఫెయిర్‌లో విద్యార్థులు తయారుచేసిన ప్రమాదాల నివారిణి, గాలితో విద్యుత్‌ను తయారు చేసే పరికరాలు, నీటి స్వచ్ఛతను తెలియజేసే పరికరం, రైతు కోతులను తరమడానికి ఉపయోగించే మంకీ గన్, సోలార్ పరికరాలు, విద్యార్థులు తయారు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రేణుధర్, కరస్పాండెంట్ కరుణాకర్, పీఈటి రవికుమార్, అధ్యాపకులు రేణుక, సరిత, రాధిక, జయసుధ, ఆనంద్, సౌజన్య ఉన్నారు.

## మన దైనందిక జీవితం సైన్స్ తో ముడిపడి ఉంది : మండల విద్యాశాఖ అధికారి బషీర్ అహ్మద్



**లింగాల, మేజర్ న్యూస్:** మనదయ నందిక జీవితం సైన్స్‌తో ముడిపడి ఉందని విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన పెంచుకొని నైపుణ్యాన్ని సాధించాలని మండల విద్యాశాఖ అధికారి బషీర్ అహ్మద్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన లింగాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన విద్య వైజ్ఞానిక ప్రదర్శన అందరిని ఆకట్టుకున్నాయి. భౌతికశాస్త్రం శాస్త్రవేత్త సివి రామన్ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైజ్ఞానిక ప్రదర్శన ద్వారా విద్యార్థులతో ప్రతిభ మెరుగవుతుందన్నారు. పాఠ్యాంశాలకు చెందిన ప్రదర్శనలను నెలకొల్పడం వల్ల విద్యార్థులలో ఉన్న సందేహాలు పూర్తిగా తొలగిపోతాయని అన్నారు. కులంకుశంగా తెలుసుకొనేందుకు ఇలాంటి ప్రయోగాలు ప్రదర్శనలు ఎంతో దోహదపడుతుందని అన్నారు. సైన్స్ ఆవశ్యకతను గూర్చి వివరిస్తూ భౌతికశాస్త్రం శాస్త్రవేత్తగా సివి రామన్ చేసిన కృషిని వివరిస్తూ ఆయన కనిపెట్టిన రామన్ ఎఫెక్ట్ కు 1930లో నోబెల్ బహుమతి లభించిందన్నారు.. సైన్స్ పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరిచి మంచి ప్రతిభ కనబరచాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో సైన్స్ లో రాణించాలని సూచించారు. సైన్స్ బోధించే ఉపాధ్యాయులను సన్మానించారు. సెన్స్ ప్రదర్శనలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఇంచార్జ్ హెచ్‌ఎం కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు వార్షిక పరీక్షలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

### - సమాచార హక్కు చట్టం రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ నాయక్



**చారకొండ, మేజర్‌న్యూస్:** పదవ తరగతి వార్షిక పరీక్షలో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని సమాచార హక్కు చట్టం రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు కొర్ర కిషన్ నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని జూపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సమాచరం హక్కు చట్టం రక్షణ సమితి ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా కిషన్నాయక్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణ పాటిస్తూ పట్టుదలతో చదివినప్పుడే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. పదవ తరగతి విద్యార్థులు సెల్ఫోన్లు, టీవీలకు దూరంగా ఉండి సమయం వృథా చేయకుండా చదువుపై దృష్టి సారించి 100 శాతం ఉత్తీర్ణత సాదించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో స.హ చట్టం రక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మమమ్మద్ హాజీమ్, రాష్ట్ర కార్యదర్శి పగిడిమర్రి యాదగిరి, కోశాధికారి ఆనంద్, ఉప్పునుంతల యూటీఎఫ్ మండల అధ్యక్షుడు మీసాల మల్లికార్జున్, ఎంఈవో ఝాన్సీరాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మెనూ ప్రమాణాలను పాటిస్తూ పౌష్టికాహారాన్ని అందించాలి

### - వసతిగృహ ప్రత్యేక అధికారి, ఏవో అనిల్



**లింగాల,మేజర్ న్యూస్:** ప్రభుత్వ నిబంధనలను అనుసరించి మెనూ ప్రకారం విద్యార్థినులకు పౌష్టికమైన ఆహారాన్ని అందించాలని వసతి గృహ ప్రత్యేక అధికారి మండల వ్యవసాయ అధికారి అనిల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని గిరిజన బాలికల మినీ గురుకుల ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థినులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. వంటగది తో పాటు, భోజనానికి సరఫరా చేసిన బియ్యం, కూరగాయలు, బాత్రూంలను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని నాసి రకమైన కూరగాయలు ఉంటే తిరిగి పంపించాలని సూచించారు. అదేవిధంగా వాష్ రూమ్, బాత్రూంలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని, వంట చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలని ఏమాత్రం నిర్లక్ష్యం చేయరాదని పేర్కొన్నారు. విద్యార్థులకు భోజనం చేయడానికి ప్రత్యేకంగా డైనింగ్ హాల్ ఏర్పాటు చేసి, ప్యూరిఫైడ్ వాటర్‌ను అందజేయాలని ప్రధానోపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి కి సూచించారు. పాఠశాల ఆవరణలో ఎల్‌ఈడి బల్బులను ఏర్పాటు చేయాలని, నిరుపయోగంగా ఉన్న బాత్రూంలను మూసివేయాలని తెలిపారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే చదువులో రాణించగలరని కాబట్టి వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

## అంతర్జాతీయ స్థాయి కరాటేలో ప్రతిభ చాటిన చారకొండ విద్యార్థి



**చారకొండ, మేజర్ న్యూస్ :** హైదరాబాద్ లోని సరూర్ నగర్ లో ఇండోర్ స్టేడియంలో శుక్రవారం జరిగిన ఇంటర్ నేషనల్ లెవల్ గ్రాండ్ చాంపియన్షిప్ అండర్ 14 కరాటే విభాగంలో చారకొండ మండల కేంద్రానికి చెందిన చారకొండ జంగయ్య, వెంకటమ్మల కుమారుడు విగ్నేష్ మొదటి స్థానంలో ప్రతిభ కనబరచడంతో కరాటే రాష్ట్ర అధ్యక్షుడు మల్లికార్జునగౌడ్ చేతుల మీదుగా విగ్నేష్ మొదటి బహుమతిని అందుకున్నాడు. విగ్నేష్ హైదరాబాద్‌లోని కర్మన్ ఘాట్‌లో ప్రైవేట్ పుడమి పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. అంతర్జాతీయ స్థాయి కరాటేలో విగ్నేష్ ప్రతిభ కనబరచడంతో తల్లిదండ్రులు, కరాటే మాస్టర్, పాఠశాల ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు, బంధువులు, చారకొండ గ్రామస్తులు విగ్నేష్ ను అభినందించారు.

## రైతులు స్పింకర్లు సద్వినియోగం చేసుకోవాలి



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండలంలో ఆరుతడి పంటలు పండించే రైతులు ప్రభుత్వం నుంచి వచ్చిన స్ప్రింకర్లను సద్వినియోగం చేసుకోవా లని జిల్లా అగ్రికల్చర్ అధికారి స్వప్న తెలిపారు. శుక్రవారం మండలంలో ఉన్న అనంతపూర్ గ్రామ పంచాయతీలోని ప్రభుత్వం నుంచి వచ్చిన స్పింకర్ పైపులు ను రైతులకు మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆమె పంపిణీ చేశారు. అగ్రికల్చర్ ద్వారా రైతులకు వ్యవసాయానికి సంబంధించిన డిప్ సిస్టం వంటి పైపులను సబ్సిడీ ద్వారా అందించడం జరుగుతుందని ఆమె తెలిపారు. అదేవిధంగా నారాయణపేట ఎమ్మెల్యే పర్నికా రెడ్డి కృషివల్ల మండలానికి 100 యూనిట్ల స్పింకర్ పైపులు మంజూరయ్యాయని కాంగ్రెస్ పార్టీ లీగల్‌సెల్ కన్వీనర్ తూర్పు రాఘవేందర్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులురవి ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వై.విద్యాసాగర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యపాల్ రెడ్డి, పి శేఖర్ ,రామస్వామి, రామ కృష్ణ, రాములు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కురుమూర్తి స్వామి వారికి వెండి ఆభరణం బహుకరణ



**చిన్నచింతకుంట మేజర్ న్యూస్:** మండల పరిధిలోని అమ్మపూర్ గ్రామ సమీపంలో వెలసిన శ్రీ కురుమూర్తి స్వామి వారికి వెండి ఆభరణము బహుకరణ 10 తులలు మిశ్రమ వెండి నీ కౌకుంట్ల మండలం ముచ్చింతల గ్రామానికి చెందిన సుజాత మహేందర్ రెడ్డి దంపతులు శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం చైర్మన్ గోవర్ధన్ రెడ్డి ఈవో మదేశ్వర్ రెడ్డి సమక్షంలో అందజేశారు పాల్గొన్న వారిలో ఆలయ పాలక మండలి సభ్యులు శేఖర్, కమలాకర్, భాస్కరా చారి ముచ్చింతల, విష్ణు పాల్గొన్నారులి

## ఘనంగా శ్రీ గుంటి పంచముఖి ఆంజనేయస్వామికి అభిషేక పూజలు



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అచ్చుతాపురం గ్రామ సమీపానగల శ్రీ గుంటి పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో అమావాస్య సందర్భంగా ఉదయం 6 గంటలకు మూల వీరాటుకు అభిషేకాలు తొమ్మిది గంటలకు గణపతి పూజ సుబ్రహ్మణ్యేశ్వర పూజలు 11 గంటలకు మహా అభిషేకం అర్చన నైవేద్యం మహా మంగళహారతి మంత్రపుష్పం తీర్థప్రసాదాలు వితరణ లు ఘనంగా నిర్వహించిన భక్తులు ఈ కార్యక్రమంలో అన్న ప్రసాదం చేసిన వారు శ్రీశైలం ధర్మపత్ని ఇందిరా వనపర్తి వాస్తవ్యులు ఈ కార్యక్రమంలో నవీన్ శర్మ గురు స్వామి, నరేందర్ స్వామి, ఆశన్న నాయుడు, శివశంకర్ రెడ్డి, శివకుమార్, కృష్ణయ్య, శేఖర్, మహేష్, వనపర్తి జిల్లా పరిసర ప్రాంతాల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజల రక్షణ కోసం, చట్టం శాంతి పరిరక్షణ కోసం విధులు నిర్వహించాలి

**- మహబూబ్ నగర్ ఎస్.పి. డి.జానకి**





**మహబూబ్ నగర్ క్రైమ్ మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసుల మొబైలైజేషన్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్.పి డి. జానకి మహబూబ్ నగర్ జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ ఏ.ఆర్ పోలీసుల మొబైలైజేషన్ ముగింపు కార్యక్రమము జిల్లా పోలీసు కవాతు మైదానము నందు నిర్వహించిన కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా మహబూబ్ నగర్ జిల్లా ఎస్.పిడి. జానకి హాజరై ఏ.ఆర్ సిబ్బందిని వుద్దేశించి మాట్లాడుతూ ప్రజల రక్షణ కోసం, చట్టం శాంతి పరిరక్షణ కోసం అహర్నిశలు శ్రమిస్తారని సిబ్బంది సేవలను ప్రశంసించారు, విధుల్లో ఏ.ఆర్ పోలీసులు రాత్రి పగలు తేడా లేకుండా విధులు నిర్వహించిన తీరును గుర్తుచేసి వారి నిబద్ధతకు అభినందనలు తెలిపారు. కుటుంబాలను వదిలి ప్రజల భద్రత కోసం మీరు చేసిన కృషి ఎనలేనిది. శాంతి భద్రతల పరిరక్షణలో మీ పాత్ర కీలకం అని ప్రజలకు భద్రత కల్పించడం కోసం మీరు చేస్తున్న సేవలను సమాజం ఎప్పటికీ గుర్తుంచుకుంటుంది అని తెలిపారు. భౌగోళిక పరిస్థితుల కారణంగా ఎదురైన కష్టాలు తక్కువ విశ్రాంతితో పనిచేసిన పరిస్థితులు, ఈ అన్ని సవాళ్లను అధిగమించి పోలీసులు సమర్థంగా తమ విధులను నిర్వహించారని ప్రశంసించారు. శారీరక దృఢత్వాన్ని మెరుగుపరచుకోవడానికి నిత్యం వ్యాయామం, యోగా, మెడిటేషన్ చేయాలని, మానసిక ఒత్తిడిని తగ్గించుకునేందుకు కుటుంబ సభ్యులతో సమయం గడపాలని అప్పుడే ఎలాంటి ఒత్తిడిలోనైనా ధైర్యంగా, క్రమశిక్షణతో ముందుకు సాగడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా క్రమశిక్షణతో, నిబద్ధతతో విధులు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమములో అదనపు ఎస్పీ రాములు, ఏ.ఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాసులు, ఆర్.ఐ లు కృష్ణయ్య, నగేష్, రవి, ఈతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## వెంకటాయపల్లిలో ఘనంగా మైలారం మల్లన్న జాతర బ్రహ్మోత్సవాలు

**- గ్రామంలోని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి**





**దేవరకద్ర మేజర్ న్యూస్:** .దేవరకద్ర మండలం వెంకటయ్య పల్లి గ్రామంలో శుక్రవారం నాడు. మైలారం మల్లన్న స్వామి వారి జాతర. బ్రహ్మోత్సవాల సందర్భంగా. ముఖ్యఅతిథిగా దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి. పాల్గొని మల్లన్న స్వామిని. దర్శించుకుని. ఆలయం ముందు గొలుసు తెంపుట కార్యక్రమంలో పాల్గొని తిలకించారు. ఆలయంలోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోనీ.ముదిరాజ్ కమ్యూనిటీ హాల్, మరియు .స్కూల్ కాంపౌండ్ హాల్.అదేవిధంగా సిసి రోడ్ల నిర్మాణాలకు నిర్వహించిన. పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి. భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో.మాజీ జెడ్పీ చైర్మన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి. మాజీ జెడ్పిటిసి లక్ష్మీకాంత్ రెడ్డి. మండల అధ్యక్షులు అంజలి రెడ్డి.మాజీ ఎంపీపీ భారతిరెడ్డి.. కోసరాజశేఖర్. రంగయ్య గౌడ్ .గ్రామ యువ నాయకులు రామాంజనేయులు. ముదిరాజు సంఘం నాయకులు నక్క రఘు. వీరేష్.. దేవరకద్ర .మండల వెంకటయ్య పల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించకూడదు : డాక్టర్ కె.వి స్వరాజలక్ష్మి



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్స్ ను శుక్రవారం. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డిస్వరాజ్యలక్ష్మిఆకస్మికంగా తనిఖీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని ప్రైవేటు స్కానింగ్ కేంద్రాలను తనిఖీ చేస్తామన్నారు. ఈరోజు విహన స్కానింగ్ సెంటర్, శ్రీ సత్య సాయి నర్సింగ్ హోమ్ లోని స్కానింగ్ కేంద్రాలను పరిశీలించారు. డిసెంబర్ జనవరి, ఫిబ్రవరి నెలలో నిర్వహించిన గర్భవతుల స్కానింగ్ వివరాలను, ఫారం-ఎఫ్‌లను మరియు రికార్డులను, స్కానింగ్ మిషన్ వివరాలను తనిఖీ చేశారు. లింగ నిర్ధారణ చట్టం గురించి తెలిపే బోర్డులను పరిశీలించి, స్కానింగ్ కోసం వచ్చిన గర్భవతులకు లింగ నిర్ధారణ నిరోధ చట్టం గురించి అవగాహన కలిగించారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేసే వారికి, చేయించుకున్న వారికి మరియు ప్రోత్సహించిన వారు గర్భ నిర్ధారణ నిరోధక చట్టం ప్రకారం శిక్షార్హులు. లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే మూడు సంవత్సరాలు జైలు శిక్ష, పదివేల రూపాయల జరిమానా వేస్తామని, ఈ చట్టం అమలుకు వైద్యులు మరియు ప్రజలు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిపిఓ రేణయ్య, ప్రైవేట్ ఆస్పత్రుల డాక్టర్లు పాల్గొన్నారు.

## సమీకృత గురుకుల %డ% 500 పడకల ఆసుపత్రికి దివంగత బీసీ ఎమ్మెల్యేల పేర్లు పెట్టాలి

**- సిఎంతో మాట్లాడి మాజీ ఎమ్మెల్యేల పేర్లు పెడతామని ఎమ్మెల్యే స్పష్టమైన హామీ - ఎమ్మెల్యే స్పందనపై బీసీ నాయకుల హర్షం**



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** మార్చి 2వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిచే శంకుస్థాపన చేయనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు మరియు 500 పడకల ఆసుపత్రికి దివంగత మాజీ ఎమ్మెల్యేలు మూలమాల్ల జయరాములు యాదవ్ మరియు డాక్టర్ ఎ.బాలకిష్టయ్య ముదిరాజ్ పేరు పెట్టాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు శుక్రవారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయనను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రితో మాట్లాడి వాటికి మాజీ బీసీ ఎమ్మెల్యేల పేర్లు పెడతామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి సానుకూలంగా స్పందించడంతో బీసీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## వనపర్తి జిల్లా బి సీ పొలిటికల్ జేఏసీ ఉపాధ్యక్షులుగా గూడూషా

**- నియామక పత్రం అందించిన రాష్ట్ర బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగేందర్ గౌడ్**



**మదనపురం మేజర్ న్యూస్:** వనపర్తి జిల్లా బీసీ పొలిటికల్ జేఏసీ ఉపాధ్యక్షులుగా కొన్నూరు గ్రామానికి చెందిన సయ్యద్ గూడూషా ను నియమిస్తూ ఉత్తర్వులు జారీచేసి నియామక పత్రాన్ని అందించిన రాష్ట్ర పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగేందర్ గౌడ్ అలాగే మదనాపురం మండలం కన్వీనర్ గా దేశ నర్సింహా యాదవ్, నెల్విడి గ్రామ అధ్యక్షునిగా విజయ్ మార్కెట్ యాడ్ డైరెక్టర్, జనరల్ సెక్రెటరీగా బాబు యాదవ్ ను నియమిస్తూ నియామక పత్రాన్ని అందించిన బీసీ పొలిటికల్ జేఏసీ రాచాలా యుగంధర్ గౌడ్. రానున్న స్థానిక ఎన్నికల్లో బీసీల అభ్యర్థులను గెలిపించుటకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. రానున్న ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్ 42% రిజర్వేషన్ కల్పించాలని వారు కోరారు. మార్చి 9న ప్రారంభమయ్యే మార్నింగ్ వాక్ కార్యక్రమాన్ని మదనాపురం మండలం నుండి ప్రారంభించాలని పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాలా యుగంధర్ గౌడ్ అన్నారు. గ్రామస్థాయి నుండి బీసీల కమిటీ వేయడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మదనాపురం మండల బిసి పొలిటికల్ జేఏసీ అధ్యక్షులు మహేందర్ నాయుడు, మహేష్ యాదవ్, బాల్మియా, రవీందర్ యాదవ్, అశోక్, మొగిలన్న, వెంకటేష్, వై రాజు, చాంద్ పాషా, నిరంజన్, జాంగిర్, మౌలు, కాజా, వెంకటన్న, వాసు, సి మహేష్, లాల్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

## దేవరకద్రలో రైలు ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శుక్రవారం తెల్లవారుజామున ఓబులయపల్లి గ్రామానికి చెందిన అమర్ అనే వ్యక్తి రైల్వే ట్రాక్ దాటుతుండగా రైలు ఢీకొనడంతో ఆ వ్యక్తికి తీవ్ర గాయాలు అయినట్లు స్థానిక గ్రామస్తులు తెలిపారు గాయపడిన అమర్. 108 అంబులెన్స్ ద్వారా తీసుకొని జిల్లా ఆసుపత్రికి తరలించరు. ఈ విషయం తెలుసుకున్న రైల్వే పోలీసులు అక్కడికి వెళ్లి పూర్తి వివరాలు తెలుసుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని రైల్వే ఎస్సై అక్బర్ తెలిపారు..

## కరెమ్మ ఆలయంలో అమావాస్య ప్రత్యేక పూజలు



**నారాయణపేటజిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రంలో నీ పళ్ళ హరిజనవాడ 9 వ వార్డులో శ్రీ కర్రెమ్మ దేవాలయం దగ్గర అమావాస్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో దళిత మోర్చ జిల్లా అధ్యక్షుడు, బి కృష్ణ బిజెపి పార్టీ జిల్లా కార్యదర్శి సుజాత, వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సతీమణి గువ్వల అమల



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని నడింపల్లి గ్రామానికి చెందిన బోడ అరుణ్ ప్రమాదంలో మరణించిన విషయం తెలుసుకుని శుక్రవారం మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సతీమణి గువ్వల అమల గ్రామంలోని మృతుడి స్వగృహానికి వెళ్లి భౌతికకాయానికి నివాళులు అర్పించి, కుటుంబాన్ని పరామర్శించారు. మృతుడి కుటుంబానికి అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వారిలో గువ్వల అమల తో పాటు అచ్చంపేట మున్సిపల్ మాజీ చైర్మన్ ఎడ్ల నర్సింహా గౌడ్, నాయకులు అమీనొద్దీన్, నరేందర్ రావు, రాజేశ్వర్ రావు తదితరులు ఉన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన అభిమన్యు రెడ్డి



**రాజాపూర్ మేజర్ న్యూస్:** మండలంలోని మోత్కూలకుంట గ్రామపంచాయతీలో సభవాట్ కేశ్య(55) అనారోగ్యంతో మరణించారు. మృతికి సంతాపం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి.అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5 వేలు రూపాయలు ఆర్థిక సహాయాన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది.

## కానిస్టేబుల్ వెంకటేష్ కుటుంబానికి ఆర్థిక సాయం



**మహబూబ్ నగర్ క్రైమ్ మేజర్ న్యూస్:** గత నెల 6వ తేదీన విధులు నిర్వర్తిస్తూ అకస్మాత్తుగా గుండె పోటుతో మరణించిన ఏఆర్ కానిస్టేబుల్ వెంకటేష్ పి.సి-3274 కుటుంబానికి అతని బ్యాచ్ మిత్రులు కలిసి ఆర్థిక సహాయం మహబూబ్ నగర్ జిల్లా ఎస్.పి డి జానకి చేతుల మీదుగా వెంకటేష్ భార్య కె.వనిత కి రూ. 1,00,000/- ఒక లక్ష రూపాయలు అందించారు. మహబూబ్‌నగర్ జిల్లా ఎస్.పి డి. జానకి వెంకటేష్ కుటుంబానికి మద్దతుగా నిలిచిన బ్యాచ్ మిత్రుల స్ఫూర్తిదాయకమైన సహాయాన్ని ప్రశంసించారు. ఆయన కుటుంబానికి అవసరమైన అన్ని విధాలుగా సహాయం అందించేందుకు పోలీస్ శాఖ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, ఏ.ఆర్.డి.ఎస్.పి శ్రీనివాసులు, ఆర్.ఐ కృష్ణయ్య, వెంకటేష్ బ్యాచ్ మిత్రులు రఘు, నరేందర్, లక్మా రెడ్డి ఇతర ఏ.ఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన పెంచుకోవాలి - ఎస్ఐ విక్రమ్

**నవాబుపేట్ మేజర్ న్యూస్:** ప్రతి నెలా చివరి రోజున గ్రామాల్లో సివిల్ రైట్స్ డే నిర్వహణలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని కొల్లూరు గ్రామంలో మండల ఎస్ఐ విక్రమ్,ఆర్ఐ కిరణ్ కుమార్ ల ఆధ్వర్యంలో పౌర హక్కుల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై విక్రమ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం దేశ ప్రజలకు కల్పించిన పౌర హక్కులపై, చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని,పౌరులు తమ హక్కులను సద్వినియోగం చేసుకోవాలని,దేశంలోని ప్రజలందరూ సమానమేనని, ప్రజలు ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈసందర్భంగా ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో కొల్లూరు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా నేషనల్ సైన్స్ డే

### ఎన్టీఆర్ కళాశాలలో నేషనల్ సైన్స్ డే సైన్స్ ఎగ్జిబిషన్

**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల అటానమస్ నందు శుక్రవారం వృక్ష శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సైన్స్ ఎగ్జిబిషను నిర్వహించారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనకు ముఖ్య అతిథిగా జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీనివాస్ విచ్చేసి ప్రదర్శనను తిలకించారు.. ఈ సందర్భంగా విద్యార్థినిలు ప్రదర్శనలో ఆక్వాపోనిక్స్, గ్రీన్ హౌస్, ఆహారపు గొలుసు వివిధ రకాల నమూనాలను విద్యార్థినిలు ప్రదర్శించారు.యువజన మరియ క్రీడల అధికారి శ్రీనివాస్ ప్రసంగిస్తూ విద్యార్థినిలు చక్కటి నమూనాలను ప్రదర్శించారని ఇవి సృజనాత్మకంగా వినూత్నంగా ఉన్నాయని విద్యార్థినిలు ప్రతి విషయాన్ని శాస్త్రీయంగా ఆలోచించాలని శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదగాలని సూచించారు. అనంతరం కళాశాల వైస్ ప్రిన్సిపల్ మరియు వృక్షశాస్త్ర విభాగాధిపతి అమీనా ముంతాజ్ జహాన్ ప్రసంగిస్తూ ,విద్యార్థినిలు ప్రదర్శించిన నమూనాలు ఆకర్షణీయంగా వినూత్నంగా ఉన్నాయని, శాస్త్రీయంగా ఆలోచించి అవగాహనను పెంపొందించుకోవాలని విద్యార్థినిలకు తెలిపారు. చివరగా వైజ్ఞానిక ప్రదర్శనలో వివిధ నమూనాలను ప్రదర్శించిన విద్యార్థినిలకు ప్రథమ ద్వితీయ ,తృతీయ మరియు కన్సోలేషన్ బహుమతులను అందజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ పద్మ అనురాధ,వృక్షశాస్త్ర విభాగ అధ్యాపకులు డాక్టర్ .కె .సుధీర్ ,డాక్టర్ . ఐ. శ్రీవాణి, డాక్టర్ .కే .శ్వేతా రాణి, డాక్టర్ .ఎస్ .త్రివేణి ,వి.సుకీర్తి, పాల్గొనారు.

### అత్యంత వైభవంగా జాతీయ సైన్స్ దినోత్సవం

### మండల విద్యాధికారి, పి మురళీకృష్ణ

**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్:** జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని లాల్ కోట గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి పీ. మురళి క్రిష్ణ అధ్యక్షత వహించారు. విద్యార్థుల సైన్స్ ప్రయోగ కృత్యాలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా పాఠశాలలో చిత్రలేఖన పోటీ క్విజ్ పోటీ ప్రయోగ కృత్యాలు సైన్స్ ఎగ్జిబిషన్ మొదలగు కార్యక్రమాలను మండల విద్యాధికారి,పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు గంగయ్య, రాజశేఖర్ శివకుమార్ ప్రోత్సాహంతో విద్యార్థులు నిర్వహించారు. ఈసందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు పి మురళీకృష్ణ బహుమతులు అందజేశారు. విద్యార్థులకు సివి రామన్ జీవితం జీవితం గురించి, సైన్స్ యొక్క ఆవశ్యకత గురించి పాఠశాల ఉపాధ్యాయ బృందం శ్రీనివాస్, ఈశ్వరయ్య ,రఘు, పద్మజ, సుజాతలు వివరించారు. జయలక్ష్మి ,అతియా, సావిత్రి , సుమన లాల్ కోట కాంప్లెక్స్ సి ఆర్ పి జయసింహ పాఠశాలలో నిర్వహించిన జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని సైన్స్ ఫెర్ కార్యక్రమాన్ని హెచ్ఎం టి విజయ ఆధ్వర్యంలో నిర్వహించారు విద్యార్థులు వివిధ రకాల స్టాల్స్ ను ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్ పాల్గొని విద్యార్థుల ప్రయోగాలను పరిశీలించారు కాంతి విక్షేపణము న్యూటన్ మూడవ గమన నియమము శ్వాసక్రియ వర్కింగ్ మోడల్ అగ్నిపర్వతం పేలడం వర్కింగ్ నమూనా కాంతి వక్రీభవనం వర్ష మాపనం మొక్కలు నీటి శోషణ నీటి ఆదా నీటి సాంద్రత ప్రయోగం ధ్వనికి శక్తి ఉందని తెలియజేసే ప్రయోగము వంటి రకరకాల ప్రయోగాలను ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని లు వీరమని చిన్న పద్మ సునీత ప్రవీణ్ లక్ష్మీ మహేశ్వరి పాల్గొన్నారు

**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలగజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కె.గణేష్ కుమార్ అధ్యక్షతన ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా రామన్ ఎఫెక్ట్ ను కనుగొన్న సర్ సి.వి రామన్ గారి చిత్రపటానికి పూలమాలతో అలంకరించి నివాళులు అర్పించారు విద్యార్థిని విద్యార్థులు సుమారు 80 రకాల ప్రయోగాలు చేసి ప్రాథమిక పాఠశాల,ఉన్నత పాఠశాల విద్యార్థులకు వివరించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ప్రయోగాలు సమకూర్చిన భౌతిక శాస్త్ర ఉపాధ్యాయిని రుద్రమదేవి, జీవశాస్త్ర ఉపాధ్యాయుడు వెంకటేశ్వర గుప్త , చక్కగా ప్రయోగాలు వివరించిన విద్యార్థిని విద్యార్థులను, విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులిచ్చి, సైన్స్ ఉపాధ్యాయులను శాలువా పుష్పగుచ్చంతో సన్మానించిన చెలిమి సంస్థ రవి సార్ ను ప్రధానోపాధ్యాయులు అభినందించడం జరిగింది, ప్రాథమిక పాఠశాల ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు పావనం చంద్రశేఖర్ పాల్గొన్నారు, ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాత బి.గిరిరాజచారి వ్యవహరించారు, ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయినిలు సంజీవయ్య, వరదాచారి, షఫీ, శ్రీనివాసులు, సత్యనారాయణ రెడ్డి, సుచరిత,శోభ, స్వరూప, గోపాల్,రవి పాల్గొన్నారు.

**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ కాన్సెప్ట్ స్కూల్ నేషనల్ సైన్స్ డే సందర్భంగా ఘనంగా సైన్స్ సంబరాలు నిర్వహించారు. పాఠశాలలో జరుగుతున్న ఈ సైన్స్ సంబరాలలో భాగంగా పాఠశాల కరస్పాండెంట్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలకు బాల్యంలోనే సైన్స్ పైన అవగాహన కల్పించడం ద్వారా పెద్ద అయిన తర్వాత చాలా రకాలైన నైపుణ్యం అలవడుతుందని అన్నారు. పాఠశాలలో సైన్స్ సంబరాలు













అంబరాన్ని తాకే విధంగా జరుగుతున్నాయనీ ఈ సంబరాలను ప్రారంభించడం చాలా సంతోషకరమని ఈ వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు ఇందులో భాగంగా సైన్స్ అండ్ టెక్నాలజీ మీద విద్యార్థులకు ఉన్న నైపుణ్యం పరిశీలించారు. ప్రతిభ కన బరిచిన విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సుధాకర్ రెడ్డి ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేశారు.

### విద్యార్థులు సైన్స్ పట్ల మక్కువ పెంచుకోవాలి

### – మండల విద్యాశాఖాధికారి నిజాముద్దీన్

**కృష్ణ మేజర్ న్యూస్ :** విద్యార్థులు సైన్స్ పట్ల మక్కువ పెంచుకోవాలని మండల విద్యాశాఖాధికారి నిజాముద్దీన్ అన్నారు. శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని ముడుమాల్‌జడ్పీ హైస్కూల్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు స్వీయ ఆలోచనా ప్రతిభతో విజ్ఞానపరమైన సైన్స్, గణితావిష్కరణలు, రాకెట్ ప్రయోగాలు, వాటి తయారీ విధానం తరగతుల వారీగా తరగతి గదుల్లో విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులు ప్రదర్శించారు. అంతకుముందు భౌతిక శాస్త్రవేత్త సివి రామన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి మాట్లాడుతూ విద్యార్థులు బాల్య దశలోనే సైన్స్ లో రాణించాలని పేర్కొన్నారు. అబ్దుల్ కలాం లాంటి గొప్ప మేధావులను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని విద్యార్థులకు వివరించారు. అనంతరం సైన్స్ పై విద్యార్థులకు క్విజ్‌పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు మొదటి, ద్వితీయ బహుమతులు అందజేసినట్లు తెలిపారు. వివిధప్రయోగాలు చేసిన విద్యార్థులను ఎంఈఓ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వై. జనార్దన్ రెడ్డి, కుర్మయ్య, పాఠశాల బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**అచ్చంపేట మేజర్ న్యూస్ :** జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉప్పునుంతల మండల పరిధిలోగల యుపిఎస్ గువ్వలోని పల్లి పాఠశాలలో విద్యార్థులు సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులచే కొన్ని చిన్న చిన్న సైన్స్ ప్రయోగాలను చేయించి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులందరూ కూడా ఎంతో ఆసక్తితో పాల్గొనడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు గ్రామ కమిటీ సభ్యులు చందు నాయక్, ఉపాధ్యాయులు చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

**ఐజ మెజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణంలోనీ బ్రైట్ స్టార్ పాఠశాలలో సైన్స్ దినోత్సవ సందర్భంగా ఘనంగా సైన్స్ సంబరాలు నిర్వహించారు. పాఠశాలలో జరుగుతున్న ఈ సైన్స్ సంబరాలలో భాగంగా పాఠశాల కరస్పాండెంట్ ఎస్తేరు మాట్లాడుతూ పిల్లలకు బాల్యంలోనే సైన్స్ పైన అవగాహన కల్పించడం ద్వారా పెద్దగా అయిన తర్వాత చాలా రకాలైన నైపుణ్యం అలవడుతుందని అన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి దివ్య జ్యోతి మాట్లాడుతూ పాఠశాలలో సైన్స్ సంబరాలు అంబరాన్ని తాకే విధంగా జరుగుతున్నాయనీ ఈ సంబరాలను ప్రారంభించడం చాలా సంతోషకరమని ఈ వేడుకలు ఈరోజు రేపు అట్టహాసంగా నిర్వహిస్తారని ఇందులో భాగంగా సైన్స్ అండ్ టెక్నాలజీ మీద నాటిక ప్రదర్శనలు సివి రామన్ జీవిత చరిత్ర మీద ఆయన కనిపెట్టిన రామన్ ఎఫెక్ట్ గురించి వాటి ఆవిష్కరణల గురించి అవగాహన ఉంటుంది అంటూ విద్యార్థులకు క్లుప్తంగా అవగాహన కల్పించారు. ఈ ఉత్సవంలో యూకేజీ నుండి తొమ్మిదవ తరగతి వరకు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జెపి ఎస్తేరు రాణి , ఉపాధ్యాయులు జ్యోతి, దేవ భూషణం, సూర్య, మనీషా, అనిత, వినోదిని ,రాధా ,శిరీష ,విజయ్ లు పాల్గొని విజయవంతం చేశారు.

**చారకొండ: మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జీహెచ్ఎం భగవాన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సర్ సీవీ రామన్ చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విద్యార్థులు సైన్స్ ప్రధర్శనలు, పాఠ్యపుస్తకాల్లోని పటాలను వివిధ రంగుల్లో అలంకరించడంతో విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కమలాకర్, అంజయ్య, జైపాల్, రాంభిక్షం, రామకృ ష్ణ రాజేందర్రెడ్డి, యాదగిరి, వెంకటరెడ్డి, మల్లికార్జున్, గీతా, ఉమారాణి, బాలోజి, శ్రీధర్ రెడ్డి, జంగయ్య, డాక్యానాయక్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉప్పేరు లో సైన్స్ డే వేడుకలు భారీగా నిర్వహించడం జరిగింది . మరియు టైలర్స్ డే సందర్భంగా ఒకేషనల్ విద్యార్థులకు నూతన కుట్టు మిషన్లు తెప్పించి ప్రాక్టీస్ చేయించడం జరిగింది. విద్యార్థులకు సైన్స్ పట్ల సమగ్రమైన అవగాహన కల్పిస్తూ ఎగ్జిబిట్స్ ను ప్రదర్శించి విద్యార్థులను ఉత్తేజ పరచడం జరిగింది. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణయితలుగా వ్యవహరించి సంపత్ కుమార్,సుధాకర్, జయరాజు,యువరాజులు విద్యార్థులను చైతన్యవంతుల్ని చేయగా విద్యార్థులు తమ మేధస్సుకు పదను పెట్టి సైన్స్ పట్ల తమకున్న అవగాహనను విద్యార్థులందరికీ తమ నైపుణ్యాలుగా చూపించడం గర్వించదగ్గ విషయం. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అందరూ సమిష్టిగా నిర్వహించడం వల్ల విజయం సాధించడం జరుగుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. గౌరీ శంకర్ తెలిపారు. జాతీయ సమిష్ దినోత్సవం వేడుకలు నిర్వహించుకోవడం వల్ల విద్యార్థులకు సైన్స్‌పట్ల ఆసక్తి ఎక్కువవుతుందని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు నారాయణరావు, ప్రతాప్ సింహ, రాజేందర్, రంజిత్ కుమార్, జగదీశ్వర చారి, జయరాజు, సుధాకర్, యువరాజు, సుధాకర్, శ్రీకాంత్ రెడ్డి, సంపత్ కుమార్, రామకృష్ణ, రాజ్యలక్ష్మి, దివ్యభారతి, మల్లీశ్వరి, కవిత, గణేష్ పాల్గొని విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం చేయడం జరిగింది.

**దామరగిద్ద మేజర్ న్యూస్ :** దామరగిద్ద మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా వివిధరకాల పోటీలు నిర్వహించారు.అందులో భాగంగా సైన్స్ పరికరాలను ప్రదర్శించి మెమొరీ టెస్ట్ నిర్వహించనైనది. మరియు సైన్సు పటాలకు సంబంధించిన డ్రాయింగ్ పోటీలు, క్విజ్ కార్యక్రమం, ఉపన్యాస కార్యక్రమం ,పోటీలు నిర్వహించారు. ఇందులో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసినారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్, సైన్స్ ఉపాధ్యాయులు అమృత్, తిప్పన్న, శ్రీనివాసరెడ్డి, సక్సేనా, శంభులింగం, నిర్మల, మల్లిఖార్జున్, తదితరులు పాల్గొన్నారు.

**కోస్గి మేజర్ న్యూస్:** జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సర్ సీవీ రామన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మండల పరిధిలోని ముశ్రీఫా ఉన్నత పాఠశాలలో సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈసందర్భంగా పాఠశాల ప్రదనోపాధ్యాయుడు శేఖరయ్య మాట్లాడుతూ దేశం సైన్స్ పరంగా ఎంతో అభివృద్ధి సాధించిందని అన్నారు.శాస్త్ర, సాంకేతిక రంగాలలో దేశం పురోగమించిందని విద్యార్థులకు సూచించారు.అనంతరం విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, డ్రాయింగ్, ఉపన్యాస పోటీలు నిర్వహించారు.విద్యార్థులు సైన్స్ కు సంబంధించిన ప్రయోగలను చేసి ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలకృష్ణ శకుంతల,శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

**మక్తల్ మేజర్ న్యూస్** విద్యార్థుల కోసం తరచూ విజ్ఞాన ప్రదర్శనలు నిర్వహించడంతో పాటు విద్యార్థులు పాల్గొనేటట్లు చేస్తే వారు ఎంతో ప్రేరణ పొందే అవకాశం ఉంటుందని ప్రభుత్వం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నారాయణ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన ప్రదర్శనలను కళాశాల ప్రిన్సిపాల్ నారాయణ గౌడ్ తిలకించారు. విద్యార్థుల ఆవిష్కరణలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. విద్యార్థులు తమ ఆవిష్కరణ గురించి చక్కగా వివరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నూతన ఆవిష్కరణ వైపుగా ఆలోచన చేస్తూ విద్యను అభ్యసించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు హరిశ్చంద్ర, రమేష్ గౌడ్, నర్సోజి, లింగప్ప, బాలరాజ్, లక్ష్మీకాంత్ రెడ్డి, కమిటీ సభ్యులు అశోక్ గౌడ్ మాట్లాడుతూ ప్రజల్లో ఇంకా మూఢనమ్మకాలు ఉన్నాయని, వాటిని తొలగించేందుకు కృషి చేస్తున్నామన్నారు. విద్యార్థి దశలోనే సైన్స్ టెంపర్ పెంచుకోవాలని, ప్రతి దానిని గుడ్డిగా నమ్మకూడదని తెలియజేశారు. పీ యూ అసిస్టెంట్ ప్రొఫెసర్ గురుస్వామి మాట్లాడుతూ మనిషిలో అన్నిటికైనా ముఖ్యమైనది డీఎన్ఏ అని ఒక తరం నుంచి ఇంకో తరానికి డిఎన్ఏ బదిలీ అవుతుందన్నారు. సైన్స్ సంబందించిన విషయాలు నిత్యజీవితంలోకి ఉపయోగించుకున్నప్పుడే సైన్స్ అభివృద్ధి చెందుతుందన్నారు. సైన్స్ డిపార్ట్మెంట్ కోఆర్డినేటర్ వాసవిదత్త , కళాశాల ప్రిన్సిపల్ జయప్రద






















జహంగీర్, మహేష్, సులోచన, రాజేశ్వరి, నాగేంద్రమ్మ, ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**అడ్డాకుల, మేజర్ న్యూస్:** అడ్డాకుల మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సైన్స్ పరిశోధకులు, నోబుల్ ప్రైజ్ గ్రహీత సీ వీ రామన్ చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. విద్యార్థులు తయారుచేసిన సైన్స్ ప్రాజెక్టల ఎగ్జిబిషన్ ప్రదర్శనను నిర్వహించారు. ఉపాధ్యాయులు విద్యార్థులు ఆసక్తిగా వాటిని తిలకించారు. సైన్స్ వలన నిత్యజీవిత ఉపయోగాలు అనే అంశంపై చిత్రలేఖనం, వ్యాసరచన ప్రసంగ పోటీలు నిర్వహించారు గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేశారు కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల మహిళా అధ్యక్షురాలు నారాయణమ్మ ఉపాధ్యాయులు శమీ, అరవింద్, నీలిమ, రఘునాథ్ రెడ్డి,మంజుల, విజయలక్ష్మి, రాధిక, జయమ్మ, అఫ్రోజా, హైమావతి, నిర్మల శాంతకుమారి, రాజకుమారి చంద్రకళ, జుర్రు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

**పాలమూరు మేజర్ న్యూస్ :** జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ మహిళ డిగ్రీ కళాశాలలో సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర సెక్రటరీ పి. రమణ పాల్గొని మాట్లాడుతూ సైన్స్ ఆవశ్యకతను ఉపయోగాలను ప్రజలకు తెలియజేస్తున్నామన్నారు. సైన్స్ ఫలితాలు అందరికి సమానంగా అందాలని తమ సంస్థ కోరుకుంటుందాన్నారు. జేవీవీ రాష్ట్ర మాట్లాడుతూ విద్యార్థి దశలోనే సైన్సుపట్ల అవగాహన పెంచు కోవాలని సూచించారు.కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో సైన్స్ డిపార్ట్మెంట్ డాక్టర్ గీత డాక్టర్ విజయలక్ష్మి ఏ పుష్ప విద్యార్థులు పాల్గొన్నారు.

**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న పారుపల్లి శ్వేత విద్యా మందిర్ హై స్కూల్ లో సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా, శ్వేతా విద్యా మందిర్ హై స్కూల్ చైర్మన్ నరేందర్ జి మాట్లాడుతూ, విద్యార్థి దశలోనే విద్యార్థులకు సైన్సు పై అవగాహన ఉండాలని సూచించారు. అదేవిధంగా నిజజీవితంలో సైన్స్ విజ్ఞానం ఏ విధంగా ఉపయోగపడుతుందని సైన్స్ గురించి విషయంపై విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలోప్రధానోపాధ్యాయురాలు సు హారా, శ్వేతా విద్యా మందిర్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

**గండీడ్ మేజర్ న్యూస్:**గండీడ్ మండలం చిన్నవార్వాల్ ప్రాథమిక పాఠశాలలో జాతీయ వైజ్ఞానిక దినోత్సవం సందర్భంగా సి.వి రామన్ చిత్రపటానికి పూల మాల వేసి సైన్స్ ప్రయోగాలు విద్యార్థుల చేత చేపించి ప్రదర్శించడం జరిగింది.భౌతిక శాస్త్ర పరిశోధన రంగంలో భారత ఖ్యాతిని ప్రపంచానికి చాటిన శాస్త్రవేత్త, నోబెల్ బహుమతి గ్రహీత సర్ సీవీ రామన్ గారు 'రామన్ ఎఫెక్ట్' కనిపెట్టిన రోజును ప్రతి సంవత్సరం నేషనల్ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అంగడి అరుణదేవి,ఉపాధ్యాయులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, కె.వెంకటయ్య,కె.సికిందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం టైలర్లను ఆదుకోవాలి
### - మిడ్జిల్ మండల టైలర్స్ అసోసియేషన్



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మిడ్జిల్ మండల కేంద్రం మెయిన్ రోడ్డు చౌరస్తా లో శుక్రవారం జాతీయ టైలర్ల దినోత్సవం నిర్వహించారు. టైలర్స్ దినోత్సవం సందర్భంగా మిడ్జిల్ మండల టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా కేకు కట్ చేసి మండలంలో ఉన్న టైలర్స్ అందరూ ఒకరి ఒకరు కేకు తినుపించుకొని శు భాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్బంగా అధ్యక్షులు పి. నరసింహ మాట్లాడుతూ రెడీమేడ్ దుస్తులు వచ్చాక టైలర్ల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైందని, టైలర్లను ప్రభుత్వం ఆదుకోవాలని, 1990 ,2000 ల సంవత్సరాల వరకు టైలర్లకు చాలా ప్రాధాన్యత ఉండేదని, రెడీమేడ్ దుస్తులు వచ్చాక ప్రాధాన్యత తగ్గిపోయిందని తెలిపారు. ప్రభుత్వం ఆదుకోకపోతే టైలర్ల వృత్తే కనుమరుగయ్యే పరిస్థితి ఉందన్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సాక్షి బాల్ రెడ్డి ,గౌరవ అధ్యక్షులు యాలమశెట్టి శ్రీనువాసులు ,రమేశ్ నాయక్ ,సంజీవ రెడ్డి, జహాంగీర్, ఆచారి, బాలస్వామి, అంతారం శ్రీను ,పల్లె తిరుపతి, జి షేకర్, సద్దాం, రవి ఆంజనేయులు, రాము, నజీర్ ,పాషా, పాల్గొన్నారు .

## పౌర హక్కుల పై అవగాహన సదస్సు



**గండీడ్ మేజర్ న్యూస్:** రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని గండీడ్ తహసిల్దార్ నాగలక్ష్మి, డిప్యూటీ తహసిల్దార్ మాధవి అన్నారు. శు క్రవారం పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా మన్సూర్ పల్లి గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల కోసం రాజ్యాంగం కల్పించిన చట్టాల ద్వారా రక్షణ కల్పించినట్లు తెలిపారు. పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నాగలక్ష్మి,డిప్యూటీ తహసిల్దార్ మాధవి, గ్రామస్తులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం పర్యటన ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మార్చి 2వ తేదీన ముఖ్యమంత్రి వనపర్తి జిల్లా పర్యటనను దృష్టిలో ఉంచుకొని శుక్రవారం ఉదయం జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, అదనపు కలక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, జడ్పి సిఇఒ యాదయ్య, డిఎస్పీ వేంకటేశ్వర రావు, ఇతర సంబంధిత అధికారులతో కలిసి కే.డి.ఆర్. పాలిటెక్నిక్ కళాశాలలో జరుగుచున్న ఏర్పాట్లను పర్యవేక్షించారు. బహిరంగ సభకు వచ్చే అతి ప్రముఖులు, రాష్ట్ర స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలకు అవసరమైన వసతులు పకడ్బందీగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సంబంధిత అధికారులు కలక్టర్ వెంట ఉన్నారు.

## సింగంపేటలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మండలం సింగపేట గ్రామం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శు క్రవారం చిన్నారి విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి పలువురిని ఆకట్టుకున్నారు. డీఈవో గా శివేశ్వర్ గౌడ్, ఎంఈవోగా అర్జున్ లు కార్ లో పాఠశాలకు రావడం పలువురిని ఆకట్టుకుంది. ప్రధానోపాధ్యాయులుగా వరుధిని, ఉపాధ్యాయులుగా అఖిల్, గణేష్, వినోద్, శివ, స్పందన, కె. అవంతిక, జి. అవంతిక, ఝాన్సీ, అవినాష్, హర్షవర్ధన్, అటెండర్ గా వినోద్, పీఈటిగా గణేష్ లు వ్యవహారించారు. అనంతరం ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయురాలు ఎస్. లక్ష్మమ్మ, ఉపాధ్యాయులు కళావతి, సంధ్య, ఏ ఏ పీ సి చైర్మన్ శిరీష, ఎం.రాఘవేందర్, కె.నరేష్, సురేందర్ గౌడ్ లతోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఐజ మున్సిపాలిటీలో ఇంటి నెంబర్ వేస్తామంటూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ముఠా



**ఐజ మేజర్ న్యూస్ :** భారతీయ జనతాపార్టీ అయిజ పట్టణ అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి ఆధ్వర్యంలో, ఈరోజు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ పరిధిలో, ప్రస్తుత కమిషనర్ సీహెచ్ సైదులు ఉత్తర్వులు మరియు గత కమిషనర్ రాజయ్య గారి ఉత్తర్వుల కాపీలను చూపించి, అయిజ మున్సిపాలిటీలో 60 నుంచి 80 రూపాయలు ప్రతి ఇంటికి వసూలు చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే పట్టణ సర్వే ప్రకారంగా కొత్త డోర్ నెంబర్లను ఇవ్వాలని మున్సిపాలిటీ వారు ఆదేశించారని, ఇందులో ఇంటి నంబరు మరియు నీటి పన్ను నంబర్తో కూడిన ఐరన్ ప్లేటును ఉంటుందని, మాకు కమిషనర్ ఉత్తర్వులు కూడా ఇచ్చారని, ఉత్తర్వుల కాపీని చూపిస్తూ, ప్రతి గడపకు 60 నుంచి 80 రూపాయలు వసూలు చేస్తున్నారు. వారిని గట్టిగా నిలదీయగా కమిషనర్ కాపీ చూపించారు, కమిషనర్ కాపీలో చూసినట్లయితే, ప్రస్తుత మున్సిపాలిటీ కమిషనర్ ఫిబ్రవరి నెలలో పోస్టింగ్ తీసుకున్నారు, కానీ ఆర్డర్ కాపీలో జనవరిలో ఇచ్చినట్టుగా ఉన్నది. ఇలాంటి ఉత్తర్వులు పెట్టుకొని జనాల దగ్గర పైసల్ వసూల్ చేయడమేంటని, నిలదీయగా వారు అక్కడ నుంచి జారుకున్నారు. వారి పేరు రమణ అండ్ టీమ్ మరియు సాగర్ అండ్ టీం, సెల్ నెంబర్ 9491166690. ప్రజల పన్నులతో నడుస్తున్నటువంటి ప్రభుత్వాలు, ఇంటి పన్ను, కొళాయి పన్ను ఎప్పటికప్పుడు వసూలు చేస్తూనే ఉన్నారు. ఉచితంగా పెట్టాల్సినటువంటి నంబర్ ప్లేటును, ప్రభుత్వ పెద్దలు ప్రవేట్ ఏజెన్సీ లతో కుమ్మక్కై ప్రజల రక్తం పీలుస్తున్నారు. ఇట్టి విషయాన్ని మున్సిపాలిటీ కమిషనర్ గారి దృష్టికి తీసుకెళితే, మేము దీన్ని రద్దు చేశామని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలేని కాంగ్రెస్ ప్రభుత్వం, ఇలాంటి వారిని ఎవరి అండదండలతో పట్టపగలు ప్రజలను దోచుకుంటున్నారు. ఎవరు అడగరు ప్రజలకు ప్రభుత్వం పేరు చెప్తే, పైసలు ఇస్తారన్నా ధోరణి సరైనది కాదన్నారు. వీరి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అయిజ మున్సిపాలిటీ ప్రజల తరఫున సంబంధిత అధికారులను కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడికొండ బీమ్సేన్ రావు, పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, బూత్ అధ్యక్షులు కే.రాజశేఖర్, జి.రఘు, జి.వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల పౌర హక్కులపై అవగాహనా కల్పించిన పోలీసు, రెవిన్యూ అధికారులు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** ప్రతి నెల చివరి తేదిన పౌర హక్కుల దినోత్సవం (సివిల్ రైట్స్ డే) నిర్వహించడం జరుగుతుంది అని నారాయణపేట జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీస్, రెవెన్యూ అధికారులు కొన్ని గ్రామాలను సందర్శించి ప్రతి నెల పౌర హక్కుల దినోత్సవం నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. కొన్ని సంవత్సరముల క్రితం కుల వివక్ష ఉండేది అని ప్రస్తుతం అంతగా లేనప్పటికీ అక్కడక్కడ గ్రామాలలో ఉన్న అసమానతలను అంటరానితనాన్ని,కుల వివక్షను నిర్మూలించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని దానికి కృషి చేయాలని అన్నారు. కుల నిర్మూలనకు, ఎస్సీ ఎస్టీ కులాల వారిని చైతన్య పరుచుటకు, వారిని అభివృద్ధి వైపు నడిపించుటకు పోలీస్ శాఖ గ్రామాలలో రెవెన్యూ శాఖ అధికారుల సమన్వయంతో పౌరహక్కుల రక్షణ దినోత్సవం నిర్వహించడం జరుగుతుంది అన్ని కులాలకు చెందిన వారిని వారితో సమావేశం నిర్వహించి ఎస్సీ ఎస్టీ అట్రాసిటి చట్టం 1989 ఈ చట్టం యొక్క విశిష్టత , వినియోగించే విదానం ల గురించి, %ూూూ%,(పోక్సో చట్టం), (పౌర హక్కుల రక్షణ చట్టం) చట్టాలను అమలు చేయు విధానం గురించి అవగాహన కల్పించి వారిలో చైతన్యం తీసుకురావడం కుల వివక్ష నిర్మూలనపై అవగాహన కల్పించడం వల్ల అందరికి అవగాహన చైతన్యం ఉంటుందని అన్నారు. పౌర హక్కుల దినం నిర్వహించడం గ్రామాల్లో ఇంకా కుల వివక్ష అంటరానితనము దళితుల భూవివాదాలు మహిళలపై అత్యాచారాలు నిరోధించడం జరుగుతుందన్నారు.కులం పేరుతో ఎవరినైనా దూషిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని, అంటరానితనం నేరమన్నారు. కులమతాల్లో తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా ఐకమత్య%శీ%గా ఉండాలని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు, రెవెన్యూ అధికారులు గ్రామ ప్రజలు మొదలగు వారు పాల్గొన్నారు

## ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థలు చేపడుతున్న ముందస్తు అడ్మిషన్ల ప్రక్రియను అరికట్టాలి
### - నిబంధనలు పాటించని విద్యాసంస్థలపై ప్రత్యక్ష ఆందోళనలు చేపడుతాం- ఏఐఎస్ఎఫ్



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** అఖిల భారత విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో శుక్రవారం డిఐఈఓకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సి.రాజు మాట్లాడుతూ,రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ఎటువంటి ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ముందస్తు అడ్మిషన్లు చేపడుతున్నారు, ముఖ్యంగా మహబూబ్నగర్ జిల్లాలో ఉన్నటువంటి ప్రైవేట్ కళాశాలలో ఇతర కార్పోరేట్ విద్యాసంస్థలు ఇష్టానుసారంగా విద్యార్థులను, విద్యార్థి తల్లిదండ్రులను మభ్య పెడుతూ ముందస్తు అడ్మిషన్లు చేపడుతున్నారు, ఈ ప్రక్రియను అఖిల భారత విద్యార్థి సమాఖ్య తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1500 ప్రైవేట్, కార్పోరేట్ జూనియర్ కళాశాలలు ఉన్నాయి, దాదాపు ప్రతి సంవత్సరం 4 నుండి 5 లక్షల మంది విద్యార్థులు ఇంటర్ కళాశాలలో చేరుతున్నారు, కేవలం 500 పై చిలుకు ఉన్న కార్పోరేట్ కళాశాలలు మొత్తం విద్యార్థులను తమ కళాశాలలో చేర్చుకోవడానికి ముందస్తు అడ్మిషన్లు చేపడుతున్నాయి, ముఖ్యంగా శ్రీ చైతన్య, నారాయణ, శ్రీ వశిష్ఠ రాష్ట్ర వ్యాప్తంగా ఏజెంట్లను, మరియు పీఆర్వోలను, నిరుద్యోగ యువతను పెట్టుకొని, వివిధ ఆకర్షణీయమైన ప్రకటనలతో, రాయితీల పేరుతో, ముందస్తు అడ్మిషన్లు చేస్తున్నారు, ఇంటర్ విద్యాశాఖ అధికారులు చోద్యం చూస్తున్నారు, కనీసం వారిని నివారించే ప్రయత్నం కూడా చేయడం లేదు, కావున ఇంటర్ నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న కార్పోరేట్ విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేసి, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకి పంపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేని యెడల ఆయా విద్యాసంస్థలపై ప్రత్యక్ష ఆందోళనలు చేపడుతామని హెచ్చరించడం జరిగింది.ముందస్తు అడ్మిషన్లు చేపడుతున్న శ్రీ చైతన్య, నారాయణ, శ్రీ వశిష్ఠ కి సంబంధించిన వారిని విద్యార్థి తల్లిదండ్రులు తరిమి కొట్టాలని, ఏఐఎస్ఎఫ్ నాయకత్వం కూడా ఎక్కడికక్కడ అడ్డుకుంటాం అని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఫీజుల నియంత్రణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి, విద్యావ్యాపారాన్ని అడ్డుకొని విద్యార్థులకు న్యాయం చేయాలనీ డిమాండ్ చేయడం జరిగింది, విద్యాసంవత్సరం ప్రారంభం కాకముందే విద్యావ్యాపారాన్ని చేస్తున్న కార్పోరేట్ విద్యాసంస్థల్లో విద్యార్థి తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పించవద్దని కోరారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజశేఖర్ లక్ష్మణ్ జిల్లా నాయకులు ప్రవీణ్. గణేష్. తదితరులు పాల్గొన్నారు

## ఐజ మున్సిపాలిటీ కేంద్రంలో అంబేద్కర్ విగ్రహ పున ప్రతిష్ట చేయండి
### - ఐజ మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ లక్ష్మన్న కు వినతి పత్రం అందజేత




**ఐజ మేజర్ న్యూస్ :** శుక్రవారం రోజున ఐజ మున్సిపాలిటీ కేంద్రంలో అంబేద్కర్ విగ్రహ పున ప్రతిష్ట కోసం అనుమతులు మంజూరు చేస్తూ ప్రభుత్వానికి కలెక్టర్ కు విగ్రహ ఏర్పాటుకు నిధులు మంజూరు చేయమని వినతి పత్రం అందించారు. గతంలో ఐజ మండల కేంద్రంలో 1991 అప్పటి ప్రభుత్వం, అప్పటి అధికారులు స్వయంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని నెలకొల్పారు. ఐజ పట్టణ అభివృద్ధిలో భాగంగా బ్రిడ్జి నిర్మాణంతో అంబేద్కర్ విగ్రహము రోడ్డు లెవెల్ కు వచ్చింది అందుకుగాను మరో విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని మేము కోరుచున్నాము. మున్సిపల్ ద్వారా విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి ఉన్న అవకాశాలను, అనుమతులు మంజూరు చేస్తూ మీ ద్వారా కలెక్టర్ గారికి విన్నవిస్తూ ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేయించి కాంక్య విగ్రహం ఏర్పాటుకు మీ తోడ్పాటును అందించగలరని విన్నవిస్తున్నాం. ఇట్టి విషయాన్ని సోషల్ మీడియా ద్వారా, వినతి పత్రం ద్వారా స్థానిక మున్సిపల్ చైర్మన్ కమిషనర్ కు చాలాసార్లు విన్నవించాం. అయినా కూడా ఇంతవరకు ఎలాంటి ఆచరణ గాని ఆలోచన గాని చేయడం లేదు. మళ్లీ మీ దృష్టికి తీసుకొస్తున్నాం. అలాగే భవిష్యత్తులో ఐజ పట్టణ%శీ% నియోజకవర్గముగా అయ్యే అవకాశం ఉన్నది. కనుక ఏప్రిల్ 14 వరకు ఇదే స్థలంలో నూతన విగ్రహాన్ని నెలకొల్పుటకు అనుమతులు మంజూరు చేయగలరు. ఈ కార్యక్రమంలో నగర్దొడ్డి వెంకట రాములు, చాకలి ఆంజనేయులు, దండోరా ఆంజనేయులు, దండోరా హనుమంతు, కాంగ్రెస్ నాయకులు దేవేందర్, సాంబశివుడు, బుడగ జంగాల జిల్లా అధ్యక్షులు అశ్వ మారెప్ప, వెంకటేష్ , టిఆర్ఎస్ నాయకులు అంజిబాబు, నక్క నరేష్ , మునిస్వామి మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి మృతి



**గోపాలపేట మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో బోయ మల్లయ్య (40) ఎవరు లేని సమయంలో ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని హెడ్ కానిస్టేబుల్ కి దామోదర్ రెడ్డి తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి కొంకలి బోయ మల్లయ్య కూలి పని చేసుకుంటూ జీవనకోన సాగిస్తూ ఉండేవాడు ఇతనికి ఇద్దరు భార్యలు పిల్లలు ఉండడంతో కుటుంబ సమస్యలు తో పాటు అప్పుల బాధ వేధించడంతో ఇంట్లో ఎవరు లేని సమయంలో చీరతో ఫ్యానుకు ఉరి వేసుకొని మృతి చెందాడని భార్య కొంకలి అరుణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని శవాన్ని పోస్టుమార్టం నిర్వహించి అనంతరం బంధువులకు అప్పగించినట్లు హెడ్ కానిస్టేబుల్ తెలిపారు మొదటి భార్యకు ఇద్దరు రెండో భార్యకి ఇద్దరు కొడుకులు ఉన్నారు

## స్వదేశానికి చేరుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు మున్నూరు రవీందర్‌కి స్వాగతం పలికిన బిజెపి జిల్లా నాయకులు



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వ్యక్తిగత పర్యటన నిమిత్తం రెండు నెలలు లండన్ లో పర్యటించి విజయవంతంగా పర్యటన ముగించుకొని స్వదేశీ యానంచేసి వనపర్తి కి చేరుకున్న భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, వనపర్తి బార్ అసోసియేషన్ మాజీ చైర్మన్ ప్రముఖ న్యాయవాది మున్నూరు రవీందర్ ని బిజెపి జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ ఆధ్వర్యంలో స్వాగతించారు ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బి.శ్రీశైలం జిల్లా ఉపాధ్యక్షులు బండారు కుమారస్వామి రామన్న గారి వెంకటేశ్వరరెడ్డి జిల్లా అధికార ప్రతినిధి జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## కోడిపందాల స్థావరంపై దాడి ఇద్దరిపై కేసు నమోదు

**లింగాల,మేజర్ న్యూస్:** కోడిపందాల స్థావరంపై దాడి చేసి ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నాగరాజు తెలిపారు . శుక్రవారం నమ్మదగిన సమాచారం మేరకు కొత్తకుంటపల్లి గ్రామశివారులోని దర్గా దగ్గర కొంతమంది వ్యక్తులు కోడిపందాలు ఆడుతుండగా వారిపై దాడి చేసి ఇద్దరు వ్యక్తులు అవుసలికుంట గ్రామానికి చెందిన ఓర్సు శ్రీశైలం, కొత్తకుంటపల్లి గ్రామానికి చెందిన సౌడమోని అబ్బయ్య ల నుండి రెండు పందెం కోళ్ళు తో పాటు ఒక వెయ్యి రూపాయలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## మార్చ్ 8న నేషనల్ లోక్ అదాలత్ - జిల్లా ఎస్పీ

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** వివాదాలు అనేవి పెంచుకోవాలనుకుంటే జీవితకాలం కొనసాగుతాయి. ఒకవేళ ఇంతటితో కలిసుంటామని ఒక నిర్ణయానికి వస్తే ఇప్పుడే అవి సమసిపోతాయని రాజీమార్గమే రాజమార్గమని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా జిల్లాలో వివిధ రకాల రాజీపడదగు కేసులలోని కక్షీదారులకు విజ్ఞప్తి చేస్తూ ఒక ప్రకటనను విడుదల చేసారు. ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో మార్చ్ 08వ తారీఖు వరకు నారాయణపేట, కోస్గి కోర్టులలో "నేషనల్ లోక్ అదాలత్" సందర్భంగా కక్షీదారులకు అందుబాటులో ఉంటారని తెలిపారు. మీకు తెలిసిన వాళ్లపై ఏమైనా కేసులు ఉంటే వాటిని రాజీ చేసుకొని కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసులను పూర్తిగా క్లోజ్ చేయడం జరుగుతుందని అన్నారు. యాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్న కేసులు, చీటింగ్ కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్న చిన్న దొంగతనం కేసులు, కరోనా సమయంలోని కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు మరియు ఇతర రాజీ పడదగు కేసులను జాతీయ లోక్ అదాలత్ ద్వారా తమ తమ కేసులను సత్వరమే పరిష్కరించుకుని న్యాయం పొందవచ్చని ఎస్పీ అన్నారు. కాబట్టి ఈ అవకాశాన్ని కేసులలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోగలరని కోరారు. దీనికోసం ఫిర్యాదు దారుడు మరియు నేరస్తులు అందరూ తమ యొక్క ఆధార్ కార్డు తీసుకుని సంబంధిత కోర్ట్/ప్రదేశంలో హాజరుకావాలని తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ లో జిల్లా వ్యాప్తంగా బాధితులకు మంచి అవకాశం అని దిని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ తెలిపారు.

## శ్రీ కురుమూర్తి కొండకు పోటెత్తిన భక్తజనం

**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్:** పల్లె ప్రజల ఆరాధ్య దైవంగా కొలువబడుతూ పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామి కొండకు భక్తులు పోటెత్తారు శుక్ర వారం అమావాస్య కావడంతో జిల్లా నలుమూలల నుంచే కాకుండా పల్లె ప్రాంతాల నుంచి భక్తులు ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కాలినడకన స్వామివారి కొండకు భారీగా తరలివచ్చారు. సందర్భంగా పల్లె జనులు శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకునేందుకు తరలివచ్చారు.జాతర మైదానం తో పాటు ప్రధాన మెట్లపై బారులు తీరి క్యూ లైన్ లలో నిలుచుని స్వామివారిని దర్శించుకున్నారు.భక్తుల గోవింద నామస్మరణతో కురుమతి గిరులు పులకరించాయి. అమావాస్య పురస్కరించుకొని బ్రహ్మానంద చారి నాటక అకాడమీ వారిచే సత్య హరిచంద్ర పౌరాణిక నాటకం భూత్పూర్ గ్రామానికి చెందినవారు వేయడం జరుగుతుందని దేవస్థానం చైర్మన్ జి గోవర్ధన్ రెడ్డి తెలిపారు

## భూ ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి సిపిఐ




**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** జిల్లాలో ప్రభుత్వ భూములను ఆక్రమిస్తున్న వారిపై అధికారులు చట్టరీత్యా చర్య తీసుకోవాలని సిపిఐ పట్టణ కార్యదర్శి జె రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం వనపర్తి సిపిఐ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఆత్మకూర్ బాబా కాలనీలో టీఎన్జీవో భవనం పక్కన బంగారు శ్రీనివాసులు అనే వ్యక్తి 20 ఫీట్ల రోడ్డును ఆక్రమించి షాపులను నిర్మిస్తున్నారన్నారు. షాపుల నిర్మాణాన్ని ఆపాలని, ఆక్రమించిన వ్యక్తిపై చర్య తీసుకోవాలని జాయింట్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ కు సిపిఐ నేతలు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోలేదన్నారు. షాపుల నిర్మాణం చేస్తూనే ఉన్నారన్నారు. ఆక్రమణ నుంచి రోడ్డును విడిపించాలని, షాపుల నిర్మాణం ఆపాలని రెండు రోజులుగా ఆత్మకూర్ ఎమ్మార్వో ఆఫీస్ వద్ద సిపిఐ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేస్తున్న అధికారుల నుంచి స్పందన లేదన్నారు. బాధ్యులైన మున్సిపల్ కమిషనర్, టిపిఓను వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. ఆక్రమించిన వ్యక్తి పై క్రిమినల్ కేసు పెట్టాలని డిమాండ్ చేశారు. పానగల్ మండలం తెల్లరాళ్లపల్లి లో క్రీడా ప్రాంగణం స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులు ఆక్రమించేందుకు క్రీడా ప్రాంగణం బోర్డును కూల్చివేసి, స్థలంలోని చెట్లను నరికి వేశారన్నారు. సిపిఐ ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ధర్నా చేసిన ఇంతవరకు నిందితులను అరెస్టు చేయలేదన్నారు. ప్రభుత్వ భూములను కాపాడవలసిన పాలకులు ఆక్రమణదారులకు మద్దతు పలుకుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ ప్రైవేటు వెంచర్లలో 10 శాతం భూమిని గుడి బడి ఆఫీసు తదితర వాటికోసం ఖాళీగా ఉంచుతారని,అలాంటి భూములను కూడా జిల్లాలో పలుచోట్ల కబ్జా చేశారని చర్యలు లేవన్నారు. జిల్లావ్యాప్తంగా కబ్జాకు గురైన భూములను గుర్తించాలని, వారి చెరనుంచి నుంచి ఆ భూములను విడిపించాలని, ఆక్రమించిన వారిపై చట్టరీత్య చర్య తీసుకోవాలన్నారు. లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, చిన్న కుర్మయ్య, పట్టణ కన్వీనర్ జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ టైలర్స్‌కి ప్రపంచ టైలర్స్ డే శుభాకాంక్షలు




**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** ఈరోజు అంతర్జాతీయ టైలర్స్ డే సందర్భంగా 28 వ వార్డు వెంగల్ రావు కాలనీ లోని క్లాసిక్ టైలర్ వేణుగోపాలచారి, అలాగే రామాలయం వెనుక కీర్తి టైలర్ నరసింహ లకు ఐక్యవేదిక సభ్యులు, మరియు 27,28 వార్డు సభ్యులతో కలిపి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సతీష్ యాదవ్ మాట్లాడుతూ, పేద వారైన,నిరుద్యోగులైన, ప్రతినిత్యం కష్టపడే తత్వం టైలర్ సోదరులదనీ,కష్టపడే వానికి కష్టాలు , అవినీతిపరులకు సుఖాలు అందుతున్న ఈ రోజుల్లో, కష్టపడే ప్రతి పనికి డబ్బున్న వాడు కార్పొరేట్ స్థానంలో పోటీ ఇస్తూ వారి కష్టాన్ని దోచుకుంటున్నారని, టైలర్స్ కు మంచి బట్ట ఇస్తే సరైన స్టిచ్చింగ్ తో బట్టలు కుడతారని, అదే రెడీమేడ్ షాపులలో బట్టలు తీసుకుంటే సైజులు సరిపోక, కుట్లు పోయి కలర్ పోయి తొందరగా పాడైపోయినా కూడా రంగుల ప్రపంచంలో రెడ్ మేడ్ కు స్థానం ఇస్తున్నారని, ఎలా కాకుండా మన మధ్యలో ఉండే కష్టజీవులకు పనితనం కల్పించాలని ప్రభుత్వం కూడా వారిని ఆదుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సతీష్ యాదవ్ తో పాటు కాంగ్రెస్ జిల్లా నాయకులు వెంకటేష్, టి.డి.పి రాష్ట్ర నాయకులు కొత్త గొల్ల శంకర్, బి. సి నాయకులు గౌనికాడి యాదయ్య బి.ఆర్.ఎస్ నాయకుడు బొడ్డుపల్లి సతీష్, సూగూరు రాము, రామచంద్రయ్య, మైనార్టీ నాయకులు పాష, వార్డు సభ్యులు శివకుమార్, మారం శ్రీకృష్ణ, వెంకట్ రెడ్డి, వెంకట్రామ్ రెడ్డి, నిత్యానంద రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, సుభాన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం ప్రారంభం

### -విద్యాప్రమాణాలు పెంపొందించేందుకు కృషి చేయాలి -జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి షర్ఫుద్దీన్



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల నాగర్ కర్నూల్ లో 2024 అక్టోబర్లో డీఎస్సీ ద్వారా నియామకం అయిన 129 నూతన ఉపాధ్యాయులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో తెలుగు ఇంగ్లీష్ గణితం పరిసరాల విజ్ఞానం సబ్జక్ట్స్ పై శిక్షణలో భాగంగా ఈరోజు మొదటి రోజు ప్రారంభమైంది. కార్యక్రమంలో భాగంగా ఏఎంవో షర్ఫుద్దీన్ మాట్లాడుతూ విద్యార్థులలో కనీస సామర్థ్యాల సాధనకై తొలిమెట్టు (ఎఫ్ ఎల్ ఎన్) కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగించాలని, విద్యార్థుల్లో విద్యాప్రమాణాలు పెంపొందించేందుకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో నాగర్ కర్నూల్ మండల విద్యాధికారి భాస్కర్ రెడ్డి గారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిద్ధిక్ అహ్మద్ రిసోర్స్ పర్సన్స్ లక్ష్మీనరసింహారావు మణికంఠ శ్రీనివాస్ రెడ్డి సాయిరెడ్డి పాండు నారాయణరావు నెహ్రూ ప్రసాద్ ఉపాధ్యాయులు పాల్గొని,పలు బోధనాంశాలపై చర్చించారు.

## విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి : పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేష్



**నారాయణపేటజిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలనీ నారాయణపేట జిల్లా కోర్టు పి పి.సురేష్ అన్నారు.జిల్లా న్యాయ సేవ సంస్థ లీగల్ సర్వీసెస్ సంస్థ సెక్రటరీ సీనియర్ సివిల్ జడ్జి వింధ్యానాయక్ ఆదేశాల మేరకు శుక్రవారం నారాయణపేట పట్టణంలోని మార్కెట్ లైన్, గవర్నమెంట్ హై స్కూల్లో విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ విజ్ఞాన సదస్సును పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే సురేష్ కుమార్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కె. లక్ష్మిపతి గౌడ్ న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో వారు విద్యార్థులతో మాట్లాడుతూ న్యాయ వ్యవస్థలో రాజ్యాంగం ప్రకారం అందరికి సమాన హక్కులు కల్పించిందన్ని అన్నారు. రాజ్యాంగం యొక్క హక్కుల వాటిపై అవగాహన కలిగి ఉన్నప్పుడే తమ హక్కులను నిర్భయంగా పొందుతారని తెలిపారు. విద్యార్థులందరూ సమానమే ఉన్నవాళ్లు, పేదవాళ్ళు అని తేడా లేదు, పేదరిక నిర్మూలనా, సంక్షేమ పథకాలు, సామాజిక భద్రతా మరియు ప్రజలు చైతన్యంగా ఉంటేనే అన్ని హక్కులు సాధ్యమ వుతయీ మహిళలపై లైంగిక వేధింపులు, హోదా, అవకాశాల సమానత్వానికి మహి ళల హక్కును గౌరవించే పని వాతావరణాలను ఉపాధ్యాయులకు చిల్డ్రన్స్ రక్షణ కల్పించేందుకు చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 మరియు ఉచిత న్యాయ సహాయం 15100 హెల్ప్‌లైన్ పరిష్కారానికి ఒక చట్టం గురించి తెలిపారు. విద్యార్థులపై జరిగే హింసలు తెలిపారు అక్షరాస్యత మరియు చట్టపరమైన అవగాహన ముఖ్యంగా, సమాజం లోని బలహీన వర్గాలకు హక్కులు, బాల్యవివాహాలు, బాలకార్మిక చట్టాలు, తమ పిల్లలకు చిన్నవయస్సులో పెళ్లిళ్లు చేస్తే పెద్దవారిదే తప్పుగా తల్లితండ్రుల నిర్వహణ, స్త్రీ మరియు పురుష ఆధిక్యత, మహిళలకు రక్షణ చట్టం ఉన్నదని నిత్యవసర సరుకుల చట్టం ద్వారా ప్రతి ఒక్క వ్యక్తి తమ యొక్క రసీదులను జాగ్రత్తపరచుకొని నష్టం నీకు వారిని ఎదు రోకుండా తమను తాను కాపాడుకోవాలని తెలిపారు. వరకట్న వేదింపులు, సఖి సెంటర్, వోల్డీగే హోమ్, గవర్నమెంట్ నుంచి వచ్చే బెనిఫిట్స్ ప్రయోజనాలపై అవగాహన మరియు న్యాయపరమైన రక్షణ, చట్టపరమైన అవగాహన, ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి, ఎస్సీ, ఎస్టీ ,బీసీ మూడు లక్షల ఆదాయం ఉన్నవారు ఉచిత న్యాయ సహాయం పొందవ చ్చు మీ యొక్క సమస్యలకు 15100 కు ఫోన్ చేయడం వలన మీ యొక్క సమస్యల కు పరిష్కారం దొరుకుతుంది అని ఫోన్ చేసి తమ సమస్య ను చెప్తే ఈ సంస్థలో పరిష్కా రం చూపడం జరుగుతుందని తెలిపారు, అవగాహన కల్పిం చారు. గృహంలో ఇరు పక్షా లు కలిసి జీవించి, వివాహే తర సంబంధం, ఉమ్మడి కుటుంబంగా కలిసి జీవించే కుటుంబ సభ్యులతో సంబం ధాలు, ప్రతిపాదిత చట్టం ప్రకారం సోదరీమణులు, వితంతువులు, తల్లులు, ఒంటరి మహిళలు లేదా దుర్వినియోగదారుడితో నివసిస్తున్న మహిళలు కూడా చట్టపరమైన రక్షణకు అర్హు లు, గృహ హింస చట్టాలు, వరకట్న డిమాండ్ల ద్వారా వేధించడం ఇతర ఆస్తి గురించి వేధించడం, హాని చేయడం, గాయపరచడం లేదా అపాయం కలిగించడం, వరకట్న నిషేధ చట్టం, 1961తో మొదలై వరకట్నానికి సంబంధించిన హింసను అరికట్టడానికి అనేక చట్టాలురూపొందించబడ్డాయనీ తెలిపారు.ఇది వరకట్నం ఇవ్వడం స్వీకరించడం నేరం గా మారింది. చట్టాన్ని మరిం త బలోపేతం చేయడానికి, రెండు కొత్త సెక్షన్లు – సెక్షన్ 498 ఏ, సెక్షన్ 304 బి. భారతీయ శిక్షాస్మృతి లోకి ప్రవేశపెట్టబడ్డాయి. గృహ హింస నుండి మహిళల రక్షణ చట్టం 2005 గృహ హింస యొక్క నిర్వచనాన్ని శారీరక, భావోద్వేగ, లైంగిక, శబ్ద మరియు ఆర్థిక హింసను చేర్చడానికి మరింత విస్తృతం చేసింది అన్నారు ఇట్టి విషయాలు తల్లిదండ్రులకు తెలియజేయాలని విద్యార్థులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే సురేష్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కె. లక్ష్మిపతి గౌడ్, ప్రిన్సిపాల్ జయంత్, ఉపాధ్యాయులు, పారా లీగల్ వాలంటీర్లు,విద్యార్థులు పాల్గొన్నారు

## ప్రత్యేక అవసరాల పిల్లలకు నాణ్యమైన బోధన అందించాలి : జిల్లా కలెక్టర్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు నాణ్యమైన విద్యాబోధన అందిం చాలని అధికారులకు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశిం చారు. శుక్రవారం కలెక్టర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల సింగార్ బెస్ భవిత కేంద్రంను సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా ప్రత్యేకఅవసరాలు గల పిల్లలకు బోధన ఏవిధంగా జరగు తుందో తనిఖీ చేయడం జరిగింది.భవిత కేంద్రంలో జరిగే కార్యక్రమాలు పీజీయోతిరపి, హెూమం బేసిక్ ఏద్యకేషన్ గూర్చి సంబంధిత ఐఈఅర్ పి, ఎంఈఓ లను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్య క్రమంలో ఐఈ కోఆర్డినేటర్ రాజేంద్ర కుమార్,యాదయ్యా శెట్టి,శ్రీనివాస్ సెక్టోరియల్ ఆఫీసర్, ఎంఈఓ బాలాజీ, శ్రీనివాస్, విజయలక్ష్మి పాల్గొన్నారు.

## పనులు నాసిరకం నిధులు నీళ్ళ పాలు

### - పట్టించుకోని పంచాయతీ రాజ్ ఏఈ





**దామర గిద్ద మేజర్ న్యూస్ :** తెలంగాణ ప్రభుత్వ కోట్ల నిధులతో ఎక్కడ కూడా పనుల నాణ్యత విషయంలో రాజీ లేకుండ పనులు చేస్తున్నామని గొప్పగా చెపుకుంటుంది చేతల్లో మాత్రం అది ఎక్కడ కనిపించడం లేదు మండల పరిధిలోని ఉల్లిగుండం గ్రామంలో అండర్ డ్రెయిన్ పనులు గత 10 రోజులు నుండి కొనసాగుతున్నాయి అంత నాశిరకమైన ఇసుక సిమెంట్ వాడుతున్నారు కనీసం పైపు ల కింద సిమెంటు బెడ్ కూడా లెవల్ లేకుండ డైరక్ట్ మట్టిలోనే పైప్ లు పూడ్చి వేస్తున్నారు పదికాలాలు ఉండాల్సిన సైడ్ డ్రైన్ పదిరోజులకే పగిలిపోయేల ఉంది అంటూ గ్రామ యువకులు ఆరోపిస్తున్నారు ఈ విషయమై సంభదిత పంచాయతీ రాజ్ ఏఈనీ మేజర్ న్యూస్ వివరణ నాసిరకంగా పనులు చేస్తే కఠిన చర్యలు తీసుకొని తక్షణమే అట్టి పనులు నిలిపి వేస్తామని ఆయన అన్నారు

## ముఖ్యమంత్రితో భేటీ అయిన నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డా. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి

### - మార్చి నెలలో సిఎం నాగర్ కర్నూల్ నియోజకవర్గ పర్యటన



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** హైదరాబాద్ లోని ముఖ్యమంత్రి నివాసంలో నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి నియోజకవర్గానికి సంభందించిన పలు అభివృద్ధి పనుల గురించి చేర్చించమన్నారు. ముఖ్యంగా నాగర్ కర్నూల్ పట్టణంలో నూతన జూనియర్ కాలేజీ భవనం మరియు జేఎన్టీయూ క్యాంపస్ ఏర్పాటు, నాగర్‌కర్నూల్ పట్టణంలో నూతన బస్‌స్టాండ్, కొత్త ఆర్%డ%బి రోడ్ల మంజూరు, తదితర అభివృద్ధి అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా అందుకు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. పై అంశాల కి సంభందించిన మంజురి లను త్వరితగతిన ఇవ్వాల్సిందిగా సంబధిత అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. అదేవిదంగా మార్చి నెలలో ముఖ్యమంత్రి ని నాగర్ కర్నూలు నియోజకవర్గ పర్యటనకు రావాల్సిందిగా కోరాగా దానికి సానుకూలంగా స్పందించి తొందరలోనే తేదీని ఖరారు చేస్తానని ముఖ్యమంత్రి తెలియజేసినట్లు అన్నారు.

## మెగా జాబ్ మేళా

**గోపాలపేట మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువత కోసం మెగా జాబ్ మేళా నిర్వహిస్తుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ కొంకి వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు నిరుద్యోగ యువతీ యువకులు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని దాదాపు 50 ప్రముఖ కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొన్నట్లు వివరించారు పదవ తరగతి నుండి డిగ్రీ బి.టెక్ తోపాటు హయ్యర్ ఎడ్యుకేషన్ పూర్తిచేసిన వారందరికీ అవకాశం ఉన్నదని తెలిపారు వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల లో ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని తెలిపారు.

## చెడు స్నేహితులకు దూరంగా ఉండాలి : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్,మేజర్ న్యూస్:** చెడు స్నేహితులకు దూరంగా ఉండాలని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సూచించారు. పట్టణం లోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల హాల్ టికెట్ లను ఆయన ముఖ్య అతిథిగా హాజరై అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్య తరువాత రానున్న నాలుగు సంవత్సరాల సమయమని చాలా విలువైనదని అన్నారు. మీ భవిష్యత్తు బాగుండాలని, మీ తల్లిదండ్రుల లాగా మీరు కష్టపడకూడదని వారు కూలి పనులు చేస్తూ, వ్యవసాయ పనులు చేసుకుంటూ, వాళ్ళు పడే కష్టాలను సైతం ఇష్టపడుతున్నారని ఆయన చెప్పారు. మీ తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని దృష్టిలో ఉంచుకొని మంచిగా చదువుకొని జీవితంలో మీరు స్థిరపడాలని ఆయన సూచించారు. మీకోసం మీ తల్లిదండ్రులే కాకుండా మేము కూడా తపన పడుతున్నామని, మీరంతా మంచిగా చదువుకొని జీవితంలో స్థిరపడాలని కోరుకుంటున్నాం అని ఆయన స్పష్టం చేశారు. ఇంటర్మీడియట్ పరీక్షలు ముగిసిన తర్వాత నెల రోజుల పాటు మీకోసం ఇంజనీరింగ్ ,నీట్ ఎంట్రెన్స్ పరీక్షలకు క్రాష్ కోర్స్ ఏర్పాటు చేస్తామని ఈ కోర్సులో చేరిన వారికి ఉచితంగా వసతి భోజన సదుపాయాలు కల్పించడం జరుగుతుంది అని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల లో ఫిజికల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న పాపిరెడ్డి ఈ రోజు పదవీ విరమణ సందర్భంగా ఆయన ను ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు హాల్ టికెట్స్ పంపిణీ చేసి ఆల్ ది బెస్ట్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, టిజిఓ రాష్ట్ర ఉపాధ్యక్షులు యం.రామకృష్ణ గౌడ్, కళాశాల ప్రిన్సిపాల్ భగవంతచారి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ సభకు పెద్ద ఎత్తున జనాన్ని తరలించండి

### - పాలిటెక్నిక్ కళాశాలలో సీఎం సభ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం (ప్రజా భవన్) లో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆధ్వర్యంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ మరియు నియోజకవర్గంలోని అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం చేశారు. వనపర్తి పట్టణానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పలు అభివృద్ధి మరియు శంకుస్థాపన కార్యక్రమాలకు మార్చ్ 2 వ తేదీన ఆదివారం రోజున వనపర్తి కి వస్తున్న సందర్భంగా వనపర్తి పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాల గ్రౌండ్లో జరగబోయే బహిరంగ సభను పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు అందరూ పెద్ద ఎత్తున జన సమీకరణ చేసి ప్రతి వార్డు . గ్రామం నుంచి ప్రజలను పెద్ద ఎత్తున తరలించాలని వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ కు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్తల కాకుల సతీష్ మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్ మాజీ మున్సిపల్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య మాజీ కౌన్సిలర్ వెంకటేశ్వర్లు మాజీ కౌన్సిలర్ కు 33 వార్డుల అధ్యక్షులకు పార్టీ నాయకులకు కార్యకర్తలకు దిశ నిర్దేశం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## కావేరమ్మపేటని ప్రత్యేక మున్సిపాలిటీగా చేయాలి - అడిషనల్ కలెక్టర్‌కి కౌన్సిలర్ల వినతి



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** కావేరమ్మపేట (జడ్చర్ల) ను ప్రత్యేక మున్సిపాలిటీగా చేయాలని పలువురు కౌన్సిలర్లు అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. శుక్రవారం జడ్చర్ల మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన బడ్జెట్ సమావేశానికి మహబూబ్నగర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జడ్చర్ల కావేరమ్మపేటను ప్రత్యేక మున్సిపాలిటీ చేయాలని (జడ్చర్ల) కావేరమ్మపేట ప్రాంతానికి సంబంధించిన కౌన్సిలర్లు పాలది సారిక , ఆలూరి శశికిరణ్, బుక్క మహేష్, చైతన్య చౌహాన్, విజయ్, లత కలిసి అదనపు కలెక్టర్ విజయేంద్ర ప్రతాప్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కావేరమ్మపేటలో ఉన్న వార్డులలో మొత్తం కలిపి దాదాపు 20వేల పైచిలుకు ఓటర్లు, దాదాపు 50 వేల జనాభా ఉన్నారని అడిషనల్ కలెక్టర్ కు వివరించారు. పదివేల ఓట్లు లేని గ్రామ పంచాయతీలను కూడా మున్సిపాలిటీగా ఉన్నప్పుడు తమ గ్రామపంచాయతీని ప్రత్యేక మున్సిపాలిటీగా గుర్తించాలని కోరారు. జడ్చర్లలోని తొమ్మిది వార్డులలో అభివృద్ధి కార్యక్రమాలు ఆశించినంత మేరలో లేవని, పనులు మొత్తం బాదేపల్లి వారికే కేటాయించడం జడ్చర్ల వారికి నామమాత్రంగా కేటాయించడం వల్ల కౌన్సిలర్లు ప్రజలకు ఏమి చెప్పుకోవాలో తెలియట్లేదని వాపోయారు. జడ్చర్ల కావేరమ్మ పేట లోని ఇళ్ళకు పేరు మార్పిడీలు, ఇంటి నెంబర్లు, బై నెంబర్లు లాంటి పనులు చేయకుండా జడ్చర్ల ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని తెలియజేశారు. టి యు ఎఫ్ ఐ డి సి, మూడ నిధులలో కూడా జడ్చర్ల కి అన్యాయం జరిగిందని తెలియజేశారు.జడ్చర్ల కావేరమ్మపేట పాత గ్రామపంచాయతీ పరిధిలో వనరులు పుష్కలంగా ఉన్నాయని, ప్రత్యేక మున్సిపాలిటీ చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు. వినతి పత్రంలో కౌన్సిలర్లు కుమ్మరి రాజు, జ్యోతి సంతకాలు ఉండటం గమనార్హం.

## రేషన్ బియ్యం పట్టివేత

### - 5 టన్నుల రేషన్ బియ్యం పట్టివేత



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మునిసిపాలిటీలోని మూడవ వార్డు కాళికామాత దేవి ఆలయ సమీపంలో రోడ్డుపై వ్యానులో రేషన్ బియ్యాన్ని తరలిస్తుండగా ఎస్సై బి. సురేష్ ఆధ్వర్యంలో భారీ మొత్తంలో తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని శుక్రవారం పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై సురేష్ కథనం ప్రకారం అమరచింత పట్టణానికి చెందిన కోరి కృష్ణ అక్రమంగా దాదాపు ఐదు టన్నుల రేషన్ బియ్యాన్ని టా టా వ్యాన్ నెంబర్ 407 ఏపీ13 డబ్ల్యు 0804 నెంబర్ గల వ్యానులో ఇతర ప్రాంతానికి తరలిస్తుండగా ఆ వ్యానును పట్టుకున్నట్లు తెలిపారు. ఆరోజు ఉదయం 11 గంటల ప్రాంతంలో రేషన్ బియ్యం దందా చేస్తున్న కోరి కృష్ణ కు సంబంధించిన భారీ మొత్తం లో రేషన్ బియ్యాన్ని తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. కోరికృష్ణపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. పట్టుకున్న రేషన్ బియ్యాన్ని విజిలెన్స్ అధికారులకు అప్పజెప్పినట్లు తెలిపారు.


విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్యలో

పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్

గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ

నారాయణపేట జిల్లా : ఊట్కూర్, మరికల్, ధన్వాడ, మద్దూర్

వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం

నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల, తిమ్మాజిపేట

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757